Regd No. M 3289 విడిప్రతిక అణా Regd No. N 15

గోలకొండపత్రిక

ప్రతి సోమ. గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 103106 ఏప్రిల్ ౧౪వ తేది ౧౯౩౨ గురువారము అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౧ ｛ త్రూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. శా. శ ౧౮౫౪ — శ్రీ ఈశ్వర సం॥ చైత్ర బ॥ ౯ గురువారము — హి॥ ౭ జిల్హాదు ౧౩౫౦-హి. ｝ సంచిక ౬౫

యయాతి చరిత్రము — పొట్లచర్ల

శేషాద్రిరమణ కవులు

యయాతిచరిత్రమురచించిన పొన్నికంటి తెలగన్న ఆంధ్రకవులలో ప్రఖ్యాతిగాంచినవాడు. ఇతని కవితా ప్రాగల్భ్యమును గూర్చి ఉత్తమ వ్యాసమును వ్రాసి శ్రీమాన్ శేషాద్రి రంగాచార్యులవారు గోలకొండ పత్రికలో ప్రచురించియున్నారు. ఆవ్యాసమునందు చారిత్రకప్రశస్తిగల పొట్లచర్లనుగురించి విశేషించి వ్రాయనందున నిందు గొంత యాచర్చ జేయుచున్నాము.

తొలుత అచ్చతెలుగు కబ్బము తెలగన్న రచించుటకు కారకుడు అమీనుఖాను. ఈయన గోలకొండ దుర్గము నుపాలించు ఇబ్రాహిము కుతుబ్‌షా రాజకీయోద్యోగియగు అమీనుఖాను నివాసస్థలము తెలగన్న చెప్పనేలేదు కాని ఈయన తనపేర అమీనుపురము కట్టించెననియు అందే చెఱువునొకదానిని తవ్వించెననియు విన ముగ పలుకొల్పనెంచెననియు చెప్పుటచే అమీనుపురము చెంతనే అమీనుఖాను నివాసముండునని విశ్వసింపవచ్చును. అంతియగాక పొట్లచెఱువులో అమీనుఖాను గొప్పమసీదు కట్టించెను. అది నిగుడమైనది తెలగన్న ఈవిషయముగా మసీదును ప్రశంసించియున్నాడు.

ఉ॥ తామరతంపరై నిళులఁ
    దార్కొను కొనలవాటి సత్యచిం
తామణి పొట్లచెర్లను
    సామదిలంగ నిల్పఁ
    బాడగు పెద్దదైన మసీదు గాంచి
యం దేమను వెండికొండ
    పయికేగదలంపక చేసికంటియాన్.

ఇందుగల పొట్లచర్లయే నేడు పటంచెఱువు అనుపేర వ్యవహరింప బడుచున్నది. హైదరాబాదునుండి జోగిపేటకేగుతతి గోలకొండ దుర్గపరిసరమున నీగ్రామము అమీనుఖానుని పదాంకములచే నెలకొనిన పటంచెఱువు. ఆంధ్రభాషాభిరతులకు పవిత్రభూమి. తెలగన్న గూడ ఈగ్రామము సందర్శించియుండెనని పైపద్యమువలన గ్రహింపనగును. కొనలవాటి సత్యచింతామణియను కోకి యోగి యిందు వసించుటచేతనే ఈగ్రామము తద్విశేషణవిశిష్టముగ జెప్పబడినది. సత్యచింతామణి కొనలవాటి బ్రాహ్మణుడనియు పటంచెఱువులో చెలగన్నకుముందు గొంతకాలము వసించుటచేత నీ కొనలవాటి సత్యచింతామణి పొటంచర్లమీదుండునని విశ్వసింపవచ్చును. సత్య చింతామణినిగూర్చి తెలిసికొనదగిన వ్యాసము కొంత పరిశోధనము జరిగినమీదట బరిశోధింపగలము.

పొట్లచెఱువునుగూర్చి వేటూరి ప్రభాకరశాస్త్రిగారు బసవపురాణపీఠికలో ఉపోద్ఘాతముగ నిట్లువ్రాసినారు. "పొట్లచెఱువు, కొలిపాకయనునగరము వలెనే (రెండవ జయసింహవల్లభుని) రాజ్యస్థానములుగా శాసనములందు గలవు. పొట్లచెఱువు ఒక్కొరిమాపలనునందు గలదు. కొలిపాక యొక్కడిదో యెటుగరాదని స్లీటుగారు. వారిది కొనిఅది నిజామురాష్ట్రం ప్రదేశమున నున్నది"

గోలకొండ పరిసరములలో నున్న పొట్లచెఱువు తొల్త జైనమతస్థులగువారికి నెలవై యేడునూర్గల జైనాలయములతో నలరారి ప్రఖ్యాతిగాంచెను. దీనిచే రెండవజయసింహవల్లభుడు పాలించినది కొలనుపాకయు పొలిత జైనక్షేత్రమై శివశాసన వానంతరము శైవక్షేత్రమైనది. జయసింహుని చే పాలింపబడినపొట్లచెఱువు కొలనుపాకను చేరువలోనుండి అమీనుఖానుకు నేడు నిర్మించిన గోలకొండ పరిసరమునగల పొట్లచెఱువే. అచటి జైనవిగ్రహములు జయసింహపాలనము ఇందులకు ప్రభావసాక్ష్యములు. డాక్టరు స్లీటుగారును ప్రభాకరశాస్త్రిగారును గోలకొండ పరిసరమున పొటంచెఱువు ఉనికిగాని అందలి చారిత్రక ప్రశస్తిగాని దర్శించి గొండను డాక్టరు స్లీటుగారు వాచసాక్ష్యముచే పొట్లచెఱువు బళ్ళారి మండలములోనిదిగ భావించిరి. ప్రసిద్ధ జైనక్షేత్రమగు కొలనుపాకయే కొలపాక దీనిఉనికియే గ్రహింపజాలక పోయిరి

తేడరగాంపయ్యయను వీరశైవుడు రెండవ జయసింహవల్లభుని భార్యయగు సుగ్గలదేవికి గురువు. ఈయను వీరశైవమతమునందు దక్షిణామనము గలిగియుండెను. జయసింహుడు జైనమతస్థుడు తేడరగాంపయ్య ఏడునూర్గలు జైనదేవాలయము లన్నోదను వేలసంఖ్యగల జైనమునులతో దసకలగాంచు పొట్లచెఱువుప్రవేశించి అచటి జైనులనగాంచి వాదంబునగెలిచి జైనాలయములు పగులగొట్టించి జైనులందఱకు శైవదీక్షయొసంగెను! జైనులుపూటమునందుంచినసన్ని ధాను స్పటికలింగముగామార్చి దానికి ఉత్తరేశ్వరుడని నామమిడి పొట్లచెఱువులో ప్రతిష్ఠించెను—జయసింహునితో పతనిపరివారమునకుగూడ శైవదీక్షయొసంగెను. ఇట్లుశైవనగరమగు పొట్లచెఱువు తేడరదాసయ్యకృపచే దన శైవసర్వమును పొలంగెను. ఇప్పటికిని పొట్లచెఱువులో జైనవిగ్రహములు జైనాలయచిత్రములు. పూర్వజైనవిజ్ఞంభణచిహ్నములు గోచరించుటచే బసవపురాణమునందు ౧౫౦౦ పుటలో చెప్పబడినదియు తెలగన్నకవి చెప్పినదియునగు పొట్లచెఱువొకటేయని తలంపవచ్చును. ఈసందర్భమున బసవపురాణములోని పొట్లచెఱువునుగూర్చిన యంశములుగూడ పరిపదగినవగుటచే సంగ్రహముగ నుదాహరించెదము.

"మన్నియుమువిను పొట్లచెఱువనుపురిని
వఱలంగ నేమ్మారు వసములగట్టి

వడగండ్ల వానలు

సోమ్‌పేట, ఖుర్దాను ౧౬-౩-

ఈగ్రామము మహారాజా సర్ కిషన్‌ప్రసాదుగారి ఎస్టేటులోచేరి, తాలూకాకు ముఖ్యనగరమైయున్నది గత మాసము సోమలమండి ఈగ్రామమునుపైపుం బ్రహ్మాండమగు వడగండ్లవానలు, తుఫానుగాలిచే రైతులుగానా అందోళనపడిరి భీకరము రైతులకు ఆ పదేళును నల్లు అయినది. ప్రాణనష్టము లేమియు వాటిల్లలట్లు తెలియుచున్నది. తుఫాను గాలి మరియు వర్షము ఇప్పటికిని గలదు.

సహగమనము

ఈగ్రామములో అకస్మాత్ అనువరుడు తనభార్య, గోవిందుఅనువానితో వ్యభిచరించుచుండ గాంచిననేరా జమ్యాయిదియు పిస్టోలుతో ఇరువురి ఒకేసారికాల్చివేసెను వెంటనేహంతకుడు పోలీసువారికగ్గి పెట్టి తాను ఇరువురిని చెకారముచేయంపినటుల ఎరుకపంచెను ఫస్టుక్లాసు న్యాయాధికారిగారును సెషన్ న్యాయాధికారిగాను విచారింగైకొనుచున్నారని తెలియుచున్నది

తెలయు మున్నిరవది వేల్పిన మునులు
గొలుచంగజవరుల గుఱుగొల్చుండు
వావల్లభునకు ముఖ్యావాక్యపడగుమఁ
దాబుద్ధిచెప్పుమఁ దగఁ బ్రబోధింప
శీఘ్రపత్రిగైన యాసింగబల్లభుని
యరివసుగులదేవి యంలంకదిద్ద
తానను దేవర దాసయ్యేశ్వరని
యానూనసద్భక్తి మానినగాన
తెమగురు స్వాముతో దాసదేవునకు
దనుశీయాన్ని విన్నపయు జేసిహితుల
బుద్ధులదప్పు పప్పొట్లచెఱువునకు
వచ్చెలుగవరదంగ వచ్చినయ్యేడను

* * * *

సుప్రసిద్ధప్రమాటల నవలదిప్రదు
సుప్రసిద్ధముగదృష్ట ప్రత్యయముగ
చూపెదమారగ్గ నోపెదరేని
ఈపొట్లచెఱువులో నెన్నంగ బద్ధ
వసతులేఙావను ప్రచ్ఛిప్పలపించు
పసులమిమ్మోమని పలుకునేననిన

* * * *

బల్లహుఁడాదిగా నెల్లజైనులును
తల్లడంబందుమ ధరసాగి మెుక్కి
రంత దేవరదాస మమ్మొబల్లహుని
సంతోషమువలిం సహితుగా జేసి
ఇలతర్కమునత్తరింపుట జేసియల్ల
పటికలింగంబు నప్పట్టణంబునను
ఉత్తరేశ్వరుఁ డనకోరఁ బ్రతిష్ఠించి
అత్తరివాదాసమయ్య యెల్లారు
వనదుల వర్పించి జైని జైనులకు
ఓసగఁదే శివదీక్ష యోరిజైనుండ-

పురాతన-బసవపురాణము.

కథాభాగము సమగ్రముకొంఁ జూడఁగోరువారలు సోమనాథుని బసవపురాణము గాంచునది.

సాలుకు రెండువేలు రోషన్‌పట్టి

ఒక స్త్రీటోపమాక్సురూపా తేకు

ఓషా, ఖుర్దాను ౧౬:-

పెద్దపడపయందు పాఠశుద్ధ్యప్రకారములు పాలుగా చేయుచున్నవి. సందుగొందులలో పాఠశుద్ధ్యము లేక దినాలలో మసిలు పెద్దలైనవి పచ్చిపడియుండును. మాడు సంవత్సరములనుండి ౫౦౦ల ద్వారా కొలువులు ఏర్పాటు చేయుచున్నది, సంవత్సరమునకు రోషన్ పట్టికింద రెండువేల రూపాయిలు— కాని ఒక లాంటన్ వసతి లేదు- ఖుర్దాను గుసాన్ పెంకిమున్సిపల్. ఇంకొక ఖుర్దాను సాన్ ఏర్పాటుచేయుచుండుటకు రైతులెన్నో పాట్లు పెట్టుకొనిరి. కాని ఫలము శూన్యము. వృత్తాంతములు అలస్యముగా జేరుచుండును పరిశ్రమ.

కన్యకులస్థులగు వరులు కావలెను

1. కృష్ణాజిల్లా మామూలు పల్లం భూమి సాగుచేయబడునది 400 యకరములున్నా, ఇదిగాక సంవత్సరమునకు నెయ్యిరూపాయీలు శిస్తువచ్చే వస్తులుకలిగిన పెద్దగృహస్థునకు 15 సంవత్సరములు వయసుకలిగిన ఇద్దరు బాలికలు కలరు. వారికి వివాహములు కావలసియున్నవి. ఈ బాలికలు తండ్రి పోషణలో యున్నారు.

2. ఈ బాలికలకు ఒక్కొక్కరికి రు 4000 నాలుగువేల రూపాయీల రొక్కమున్నూ రు 8000 ఎనిమిదివేల రూపాయీల కిమ్మతుగలదిన్నీ యకరమునకు రు 1-5-10 శిస్తుమాత్రమే చెల్లించవలసిన జిల్లా మామూలు పల్లం భూమి నిక్కలి బళపరచినది. ఒక్కొక్కరికి సదియకరములు ఆస్తియున్నది.

3. ఈకన్యలను వివాహమాడకోరిన కన్యకయువకులు మంచి ఆస్తిపరులుగా యున్నవారుగాని లేక, ఉద్యోగములు చేయువారుగాని పయిన వ్రాసిన స్థితులకు తగినవరులుగా యున్నవారు తమ స్థితులను వివరముగా తెలుపుతూ వివరములు నిమిత్తం,

వివాహ శుభప్రకటన C/o మేనేజరు కృష్ణాపత్రిక, మచిలీపట్నం, కృష్ణాజిల్లా మద్రాసు ప్రెసిడెన్సీ. అని వ్రాయవలయును.

Venus established a Local Board for H. E. H. Nizam's State See page 9

జిల్లాలు

రజతోత్సవపు మాఫీలు

ఇవి రైతులకు అందునట్లు
చేయవలసిన విధి

శ్రీ శ్రీ శ్రీ నిజాం ప్రభువారి రజతోత్సవ సందర్భమున ప్రభుత్వము వారు ప్రజలకు దయచేసిన కొన్ని రకముల బకాయి తీరువల మాఫీ [మాల్గుజారి బకాయి] మాఫీ యిచ్చిన ప్రకటించియుండిరి కాని దాని పూర్తి వివరములు ప్రకటింపబడలేదు. ఏయే విధముగా యీ కటాక్షము గ్రామవాసులకు రైతులకు తెలిసినది తెలియుటకై సూచించుచున్నాను.

౧ కరువు-ఋణములు

యే కొన్ని జిల్లాలలో కొన్ని తాలూకాలయందు పంట చెడిపోయి వారి ఋణములు కల రయితులు ప్రభుత్వమునుంచి ఋణము పొందుట వారికి విషయము. ఇట్టి మాఫీల కరువుచే పూర్తిగా పీడింపబడిన రయితుల సహకరించుటకుల యీ మాఫీ విద్యావంతులగు పత్రికాధిపతుల రయితు ప్రజాసేవాభిలాషుల యొక్క యు సహాయని నా ప్రార్థన.

౨ మాల్గుజారి బకాయి

సాధారణముగా మాల్గుజారి బకాయి చాలా విధములనున్నది, [౧] బంజరు సవుతాయిలు, [౨] అనుజ్ఞలేకుండా ఆక్రమించిన సర్కారు భూమి ఎరంబోకలు ఖారిజు ఖాతాలు మొదలగువాటి యొక్క తావానములు. [3] కమ్మియి క్సాల మాఫీ యేక్సాలాలు నామంజూరయినటువంటి, రయితులనుంచి వసూలయి యిర్సాలు కానటువంటివి. పయివాటిలో యేవిధమయిన బకాయియయినను పెద్దపట్టాదారులు, బంజరుదారులు యిజారదారులు, పటేలు పట్వారీలు తప్ప సామాన్యరయితులు బకాయి యుంచజాలరు. ఉంచలేదు సామాన్యరయితులకు ప్రభుత్వ రజ్జానము శూన్యము. అందునను వారల రికార్డులు నాజూకైనవియైనందునను పాటుపాటుచే వసూలు మందుమన. ఇట్టి సందర్భములు సర్కారు యోగమువ వల్ల చేయవలెనని మా ప్రార్థన యిట్టి విధముగనున్నది యింతవరకు యీ మాఫీ సంగతి తెలియదు. ఇకముందుకూడ తెలియునని నమ్మికలేదు. కావున నాగరకులు యే విధమయిన ప్రయత్నము చేయజాలరు. వీరియొక్క మేలుకోరు విద్యాధికులును, పత్రికాధిపతులును చేయవలసియుండును. నా పత్రికాధిపతులు తమ తమ పత్రికలలో ప్రచురించి ప్రచారము జరిపి అవసరమయిన యెడల సభలు జరిపి శ్రీ శ్రీ శ్రీ ప్రభువు గారి సన్నిధికి విన్నపత్రములను పంపుచు యీ మాఫీ యొక్క యీ సాధారణ రయితులకు సహకరింపమనుటకు చేయవలెనని ప్రార్థించుచున్నాను — మాల్గుజారి బకాయి మాఫీయివ్వకుండా సదరు మాఫీ రకము భాగపరిచి ఖాతాల వారీగా [ప్రత్యేకముగా] ఖాతాల మీద పంచినయెడల అందరికీ సమానముగా పడి సెంకియు బాగుండును. త్వరలో యిట్టి ప్రజాహిత సత్కార్యము కొరకు ప్రయత్నము జరుగవలసియున్నది. కాలము గడచిన నిష్ఫలమగును. ఇట్టి విషయములో తగిన కార్యక్రమము నడిపించుటకయి పత్రికాధిపతులను రయితు హితాభిలాషులను ప్రార్థించుచున్నాను ప్రతి తాలూకాలోను రయితు సేవా తత్పరులగువారు తాలూకా సభలను జరిపించి తమ తీర్మానములను విజ్ఞాపనపూర్వకముగా మండలాధికారిద్వారా ప్రభువు గారికి తెలుపుకొనినయెడల తగినఫలము తప్పక లభించగలదు.

ఇట్లు
ఒక రైతు.

ప్రకటన

(కాటేజి యిండస్ట్రీసు ఇన్స్టిట్యూటు)

దక్షిణ హైద్రాబాదు పట్టణమున ముషీరాబాదులో నెలకొల్పబడిన కుటీర పరిశ్రమాలయములో (Govt. Cottage Industries Institute) యీ దిగువ నుదహరించిన విషయములలో క్రమశిక్షను పొందగోరు అభ్యర్థులు దీ15-8-46 ఫ. లోపున దరఖాస్తులను పంపుకొనవలెను. అభ్యర్థులు విద్యనుబట్టియు శ్రేష్ఠత్వమునుబట్టియు ఏరుకొనబడుదురు గాన, వానిని తమ దరఖాస్తులలో పేర్కొనవలయును. వృత్తిజీవుల పుత్రులకు ప్రాధాన్యమివ్వబడును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు నేత, అద్దకము పరిశ్రమయందు తప్ప తదితర పరిశ్రమలయందు స్వల్పముగా ఉపవేతనమును బడయగలరు. నేత, అద్దకము తరగతులయందు జిల్లాలనుండి వచ్చు యథార్థమైన నేతపనివాండ్రయొక్కయు, రంగుపనివాండ్రయొక్కయు పుత్రులు ఏరుకొనబడినవారలకు అనగా పైని పేర్కొనబడిన నేత, అద్దకము పరిశ్రమలయందు ఒక్కొక చానియందు, ఆకుసుకిమాత్రమే నెలకు రూ 15—పదునైదు హాలీ రూపాయిలుమాత్రమే ఉపవేతనము యివ్వబడును,

శిక్షావిషయములు

1 నేత	5 ఉన్ని వడకుట-కంబళ్ళనేత
2 రంగుల అద్దకము	6 జరీ నగిషీపని
3 అల్లకము లేక కుట్టు	7 పేముపని-తట్టలుతయారుచేయుట
4 జంపఖానానేత	8 లక్కపనిచేయుట: ఆటవస్తువులు తయారుచేయుట.

N. B. దరఖాస్తులు ముషీరాబాదు కాటేజి యిండస్ట్రీసు ఇన్స్టిట్యూటు సూపరింటెండెంటువారి పేర పంపవలెను.

సూపరింటెండెంటు

విద్యార్థి వసతిగృహములు—

—విన్నపము

మా హైదరాబాదు సోదరులు ఎంతోధనము వ్యయము చేసి నియోగము జేయుచుందురు—గాని గ్రంథాలయమునకు సెలవు నాటకములు అడిగిన చెరువులావు—ఏదియొకటయు బ్రాహ్మణసోదరులు యథాగాకుండలేదు. సంతర్పణాలని మర్యాదనియోగము చేయుచుండ, గ్రంథాలయములకు విరాళము లిచ్చుటకు—సనాతనసోదరులు వెనుకాడుదురు వసతిగృహము నిర్మించి దినదినము ఎట్లు వృద్ధిచెందించుచున్నారో, కమ్మవారు వసతిగృహము నిర్మించిన దినము ఎట్లు వృద్ధిచెందుచున్నారో, కమ్మవారు వసతిగృహము నిర్మించుటకు ఎంత శ్రద్ధగా పాటుపడుచున్నారో గమనింపవలెను. వసతిగృహముపై మన వైశ్యులు స్వంతదబ్బు యిచ్చి యున్నారు నేను వారిని ప్రశంసించుచున్నాను. వసతిగృహములను ప్రతి జిల్లాలోను ప్రతి తాలూకాలోను నిర్మించవలయును—వసతిగృహమువలన మాసమునకు ఖర్చును ప్రతి వైశ్యుని యొద్ద నెలకు నాలుగు అణాలవంతున చందాగా వసూలు చేయవలయును—వసతిగృహమునందు మాసమునకొకతూరి అయినను అందరు సమావేశమయి జాతికి సంబంధించిన విషయములు చర్చించవలయును ఈవసతిగృహమునందు ఒకగ్రంథాలయముకూడ స్థాపించవలయును, ప్రతిపల్లెటూరియందు ఒక గ్రంథాలయము స్థాపించవలయును. అధమపక్షమున ఒక పఠనాలయమయినను పెట్టి ప్రతిదినము అందులో కొన్ని పత్రికలు, పుస్తకములు, యుంచవలయును—తెలియనివారికి చదివి వినిపించవలయును—మనము ఈ కార్యములు చేసినయెడల తోడిసోదరులతోపాటు తలయెత్తి తిరుగగలము—మొన్న మొన్ననే శిశువులగిరి జాతి వైశ్యులు పదునాలుగు ప్రతియొకరు ౨౦౦౦రూ. లయినట్లుగా కెగింపు యీ సాయిలజన అయినట్లు వార్తవచ్చినది ఆడబ్బు చేకూర్చినయెడల మనము వసతిగృహము నిర్మించగలము ఆటులనే మనము ఎచటికి వాగముఅచటనే యీదో మంచిపనులు చేసిన మనవారి కొద్ది దినములలోనే వృద్ధికిరాగలదు.

ఇట్లు
పొద్దుటూరి పాపయ్యగారి
లింగయ్యగుప్త—బీబీనగర్.

పండిత ఉమామహేశ్వర శాస్త్రిగారికి

విన్నపము

ఈమధ్య సికింద్రాబాదులో కోఠారి యెల్లయ్య దేవాలయంలో వితంతు వివాహఖండనంలో సికింద్రాబాదు ఉమామహేశ్వర పండితులుగారు ఉపన్యసించారు. అచ్చట సంవత్సరాది గావున అధికజనులు వచ్చిరి. ఒక పత్రిక సనాతనులు యింకొక పత్రిక పోషకులు చేరి యేలాగయినా పండితులవారిని పొగిడిచ్చుచుండా పత్రికా శ్లాఘనపరంపరలలో ముంచివేశారు— యిందులకు కారణం వారు యితరఫ్రస్త కర్తలనుమారుడమే సంపాదింపవలసిన పండితులవారు ప్రపంచ స్థితి గతులను చూచి, వారి, వారి, యుద్దేశ్యము లను మార్చుకొందురని నమ్ముచున్నాను

ఇట్లు
గాదిరాజు యజ్ఞనారాయణరావు—

ప్రకటన

కమ్మమెట్టు తాలూకా కోయచిల్క—గ్రామకాపురస్థుడగు కేతేపల్లిరామయ్య తెలియజేయునదేమనగా:—

నాకుమారుడగు కేతేపల్లి బిచ్చమయ్య తన అత్తమామలు మరియు అసంబంధీకులు చెప్పుడుమాటలవలన నాకును నాకుటుంబమునకును నష్టకారకుడై నన్ను ధిక్కరించుటయేగాక నాయింటికి గూడ రాకపోకలు మానివేసి ప్రస్తుతము తన అత్తమామలతోసహా కమ్మమెట్టులో నివాసముచేయుచు కొన్ని దుస్సంగతులవలన నాకుటుంబపు ఆస్తిని అన్యాక్రాంతముచేసిగాని ఇండ్లకిరాయి మొదలగు కంట్రాక్టులద్వారాగాని నరియు అప్పుపత్రములువ్రాసిగాని నష్టపెట్టప్రయత్నములు జరిగినట్లయితే యీ యావన్మందికిని తెలియుటకై ఈప్రకటన చేయబడుచున్నది. నాకుటుంబము యొక్క యావత్తు స్థిరచరాస్తి కేవలము నాస్వార్జితము. మూడువేల రూపాయిల నగలతో నాకుమారుడు బిచ్చమయ్యకు నేను వివాహము జేసియున్నాను. ఆస్తిని ఏవిధమైన అన్యాక్రాంతముచేయుటగాని, అప్పులు తెచ్చుటకుగాని నాకుమారుడు బిచ్చమయ్యకు ఎట్టి అధికారము లేదు. అతనితో ఎవరును పట్టెహామీలుగాని, కంట్రాక్టులుగాని, ఇండ్ల కిరాయి నామాలుగాని, దస్తావేజులుగాని, అప్పుపత్రములుగాని పొందినను పొందే యుద్దేశమున్నను నేను వాటికి బాధ్యుడను కాజాలను. వెనుకటి తారీఖులతో వ్యవహరించవలెననే దురుద్దేశమున్నట్లుకూడ తెలిసినది. సదరు బిచ్చమయ్యకు ఇంతవరకు ఎట్టిహక్కు అధికారములు లేనందున ఏ తేదీలో వ్యవహరించబడినను నేనుదానికి బాధ్యుడను కాజాలను.

దీని ప్రతి ఒకటి హైద్రాబాదు గోలకొండ పత్రికకుకూడ ప్రకటన నిమిత్తము పంపబడినది.

26-4-37 }
కోయచిల్క }

ఇట్లు
కేతేపల్లి రామయ్య

విద్యాభివృద్ధికి గ్రంథాలయములత్యావశ్యకము లని అందరొప్పుకొనెదరు. [illegible] సఫలితముగ పనిచేయవలెను [illegible] దేశమున [illegible] గ్రంథాలయములు స్థాపింపబడినవి. పనిచేసి గ్రంథాలయోద్యమము [illegible] గనేర్పడియున్నవి. [illegible] క్రమముగ అనేక గ్రంథాలయములు [illegible] [illegible] కొన్ని ౧౦౦—౧౫౦ సెల్లలు మాత్రమే [illegible] చున్నవి [illegible] కొన్ని, [illegible] కొన్ని, [illegible] కొన్ని [illegible] పనిచేయలేని వికొన్ని, [illegible] కొన్ని [illegible] యున్నవికొన్ని, [illegible] చున్నవికొన్ని, [illegible] కొన్ని, కేవలము అధికారుల [illegible] కొన్ని [illegible] కేవలము [illegible] వల్ల సాగలేక [illegible] కొన్ని. ఇట్లు చిత్రవిచిత్రములైన గ్రంథాలయములగుపడుచున్నవి. ఇట్టి గ్రంథాలయములవలన దేశమునకేమి యభివృద్ధి నొందజాలదు.

మనదేశములో విద్యావంతులసంఖ్య [illegible] కన్నను [illegible] పాఠశాలలులేని గ్రామములెన్నియో గలవు. పాఠశాలలున్నను [illegible] గ్రామములు [illegible] విద్యావిధానము [illegible] విద్యాబ్యాపకము జరుగులేదు. జనసామాన్యమునకు విద్యలేకపోవుటవలన [illegible] ఆజ్ఞానాంధకారమున జీవితము [illegible] చున్నారు. [illegible] గ్రంథాలయములుండవు. [illegible] విద్యాలయములకొరకు గ్రంథాలయమెట్లు యభివృద్ధికి రాగలవు? [illegible] తెలియలేని [illegible] విద్యాభివృద్ధి [illegible] బొందు

గ్రంథాలయములెప్పుడు సక్రమముగ పని చేయును?

వ్యాసకర్త
నందిగామ దత్తాత్రేయరావుగారు వకీలు

[illegible] ఇప్పుడున్న గ్రంథాలయములలో అల్పసంఖ్యాకులైనయభిమానుల వల్ల నడుపబడు [illegible] జనసామాన్యమునకు [illegible] తో సంబంధమే యుండదు [illegible] గ్రంథాలయములు [illegible] ఏయుద్యమమైనను ప్రజాభిమానములేనిది చిరకాలముపనిచేయజాలదు. ఫలవంతము కాజాలదు. పలువురికలసి జరుగుకార్యము [illegible] ఒకరివలన నెరవేరగలుగునా? గనుకనే వేమనయోగి

"పలువురాడుమాట పాటియై ధరజెల్లు
నొక్కడాడుమాట యెక్కదెందు"

అని సెలవిచ్చినాడు—గ్రంథాలయోద్యమము దేశమునందు ఫలింపజేయవలయుననిన మొదట ప్రజాదరణమునుబడసి, ప్రజాభిమానము సంపాదింపవలెను. ప్రజాభిమానమునుసంపాదించుటకు మొదట ప్రజలను విద్యావంతులజేయ ప్రయత్నించవలెను. విద్యాబ్యాపనమునకుగల సాధనములెవ్వియో ఆగ్రంథింపవలెను. [illegible] [illegible] ప్రచారము [illegible] గ్రంథాలయ [illegible] తెలుపవలెను [illegible] సెలవిచ్చియున్నారు. వారుచెప్పిన వాక్యములు చాల [illegible] గ్రంథాలయస్థాపకులు సదా [illegible] యుండవలసిన [illegible] "మనదేశపరిస్థితులనుబట్టి దేశసేవచేయువారు కేవలము గ్రంథాలయముల స్థాపించి గ్రంథములనుపయోగించ [illegible] [illegible] విద్యావంతులనుగనుటకు [illegible]

డోంగ్రే గారి
బాలామృతము
బలహీనులైన
బిడ్డలకుపుష్టినిచ్చును
అన్నిచోట్ల దొరకును

మానవము, సంఘాభిమానముకలిగియుండుటకును సిద్ధముచేయుట ముఖ్యావశ్యకముగా [illegible] మందుంచుకొని [illegible] "యువకులు గ్రంథాలయములు [illegible] [illegible] సెలవిచ్చియున్నారు.

"గ్రంథాలయముల [illegible] ద్వారా వార్తా ప్రచారము, రాత్రిపాఠశాలలద్వార విద్యాప్రచారము వ్యాయామములద్వారా ఆరోగ్యము [illegible] ద్వారా దేశభక్తి ఆత్మశక్తి—సంపాదింపవలసినది [illegible] [illegible]" వీరు సెలవిచ్చినయూహలు [illegible] గ్రంథాలయములు [illegible] స్థాపింపజేసిన [illegible] గ్రంథాలయములు [illegible] [illegible] సంఖ్యాకులు విద్యావంతులగునట్లు [illegible] రాత్రిపాఠశాలలు [illegible] స్థాపింపవలెను. ప్రతిగ్రామమునకొక పాఠశాలయుండునట్లు [illegible] చేయవలెను. ప్రభుత్వమువారు నిర్బంధప్రారంభవిద్య [illegible] యుండునట్లు [illegible] యవలెను. విద్యావిధానము గ్రామములకనుకూలముగ [illegible] చేయవలెను. ఇవన్నియు జరిగినప్పుడే గదా గ్రంథాలయములు సక్రమముగ పనిచేయగలుగును? గనుక గ్రంథాలయస్థాపకులు విశేషముగ [illegible] గ్రంథమును [illegible] పత్రికలపై విశేషము [illegible] చేయుట [illegible] విద్యాబ్యాపకమునందు [illegible] కృషి చేయుట [illegible] గును

మాచందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను లేనిచో జవాబు ఇవ్వబడదు తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నో — చందానంబరు తమకుపంపుపత్రికపైన వుండును

తెలంగాణా వార్తలు

గ్రామములలో వితంతూద్వాహము

(విలేఖరి)

నల్లగొండజిల్లాలోని మంగలపల్లి గ్రామవా స్తవ్యులగు కోసలనీరయ్యగారికిని, పంద్రెండు సంవత్సరముల వితంతుబాలి యగు చిలకమ్మకును ఈమాసమున పైకి ఎదావను (ఎకోరిను) వివాహము జరిగినది వరుడు ౨౨ సంవత్సరములు గలవాడు గ్రామ పెద్దలు చాలమంది వచ్చి వివాహమున పాల్గొనిరి శ్రీవేదమూర్తులు కన్నిదానము లక్ష్మీనరసయ్యగారు పురోహితులుగా పనిచేసిరి ఈసందర్భమున స్త్రీలు ఒకరు తమునుద్వాహమై వీని పెద్దలయొక్కయు పురోహితునియొక్కయు దస్కతులుండవు వివాహ సందర్భమున నూతనవరునకు కొంత బంగారము,వెండి ఆచారము ననుసరించి పెట్టబడినది

గ్రామములలో వితంతూద్వాహములు ఆచరణకొనికి వచ్చుచుండుట చాలసంతోషప్రదమగు విషయము శ్రీ సన్నిధానము లక్ష్మీనరసయ్యగారు పూర్వాచార పరాయణులగు వేదమూర్తులు వీరు సంఘసంస్కరణమున ముందంజవైచి పనిచేయుట ప్రోత్సాహకరము వీరివరకట్టి వివాహములను ఎన్నో చేయించినారు ఆంధ్రనిధికి శక్తికొలదికట్నము కూడ ఇట్టి సందర్భములలో వసూలుచేసి పంపుచుందురు వీరు ఆంధ్రమహాసభకు వచ్చుచుందురు ఈవిత్తసంస్కారము వారి ప్రభావమే

—

పి. డబ్ల్యు టోర్నమెంటు అదాలతు కొరకు

[విలేఖరి]

ఖమ్మంమెట్టు తాలూకాలో పి. డబ్ల్యు టోర్నమెంటు ౬—౪—౧౯౩౭ తారీఖునుంచి ఆరంభింపబడియున్నవి దీనిలో కొంతమంది ప్రముఖులుకూడ ప్రవేశించియున్నారు ఇది వరంగల్ సూబా టోర్నమెంటు అని మూడు సంవత్సరములనుండి జరుగుచుయున్నవి ఇది మూడవసంవత్సరము ఇదివరకు సూబాటోర్నమెంటులలో బెజవాడ వారలనుకూడ ఆడనిచ్చిరి పించుకొని (హోమ్‌టీము) అని గెలుపొందిరి వారు, ఈసంవత్సరము ఇదిమానివేసి సూర్యాపేట హైద్రాబాదు ఆటగాండ్రను ఆటలో చేర్చుకొనియున్నారు ఇదేమిచిత్రమో ఖమ్మం మెట్టు పురవాసులను ఆటలో చేరనివ్వలేదు ఇది వరంగల్ సూబాలో చేర్పలేదా?

ఒకవేళ యేమెంబరుకయిన టోర్నమెంటులో చేరనివ్వకూడదని అభిప్రాయమున్న మెట్టుమొదటనే వారియొక్క ప్రవేశరుసుమును అంగీకరించకున్న బాగుండెడిది కాని అంగీకరించి వారిని ఆటలో చేరనివ్వకుండుట ఇదియే పాలించుటలో అతిశయముగానున్న అందరకు తెలియజేయకపోవుటకుకాదు ప్రవేశరుసుము కట్టి పదిరోజులనుంచి ఆట్టకొరకు వెళ్లుచూయున్న మెంబరును ఆడనివ్వనందువలన భావమేమో తెలియదు సెక్రటరీగారు ప్రత్యుత్తరము నొసంగవలెను

ప్రస్తుతము ఈ టోర్నమెంటుయొక్క చరిత్ర న్యాయస్థానమును అలంకరించినది—

—

సనాతనులఒత్తిడి

వరంగల్లు జిల్లా ఆంధ్రజనసంఘ స్థాపనకు కలిగిన ఆటంకము

(విలేఖరి)

హనుమకొండ ౨౬—౪—౧౯౩౭

రాండయ్యా! చాయ్‌గిపొండయ్యా! అను కేకలతో నడిబజారులో వేణీరుగ చిహాటకప్పు జనులకు ఉచితముగనోసి ప్రజలకు తేనీటిఅభ్యాసము చేయుటకు ప్రచారము విశేషించి జరుగుచున్నది క్రిమముగా తేనీటిపానమునకలవాటుపడిన యీ మందిమునుండు తేయాకు వ్యాపారము అవ్యాహతముగా సాగింపవచ్చునని ఆయా కంపెనీలవారు చేయుకృతిమపద్ధతులలోనిది యొకటి అపాయకులగు పల్లెటూరిప్రజలకదుర భ్యాసము పట్టుపడినచో ఎంతహీనులు, ధనహీనులైు ఈదురభ్యాసదేవతకు చిరకాలముపల్లెలు గూడ బలికాకతప్పదు ప్రజాసేవకు లీదురభ్యాసమునుప్రజలకు పట్టుపడకుండ కాపాడుట ఆవశ్యకము

వార్తాపత్రికలలోగూడ తేనీటినిగూర్చిన విచిత్రవ్యాసములు ప్రకటింపబడుచున్నవి ఈ విధము నొసంగివేయుప్రకటనములని గుర్తింపవీలుకొలంది వివిధశీర్షికలతో వ్యాసములమధ్య నిదిచేర్పబడి పత్రికాధిపతులు సైతము చెప్పకొనుట సైతము చెప్పకొనుటలేదు ఈనడుమ నొక వార్తాపత్రికలో "ఎంతప్రచారము చేసినను హిందూదేశమున తేనీటిప్రచారము విరివిగా సాగుటలేదనియు నూటికిపదిమందిగూడ తేనీటిని త్రాగువారలు లేరనియు ఇది హిందువుల బాగరతకు లోటనియు" నొకప్రకటనవ్యాసమునగలదు ఇందువలన ముఖ్యముగ హిందువులపరిత్యాగము నిరాశకత్తదియే వెల్లడియగును ఈ ప్రకటనములలోని తత్వము దేశీయులు గ్రహించుట అత్యవసరము,

హనుమకొండ,వరంగల్లు నగరములలోముఖ్యములగు వీధులలో విద్యుద్దీపములమర్చబడినవి—జనసామాన్యము ఈదీపములను గుంపులుగుంపులుగావచ్చిచూచుచున్నగడచినవి— ఇప్పుడిప్పుడు సంపన్నులు గృహములలో వీనిమర్చుటకు ప్రయత్నము చేయుచున్నారు— వరంగల్లు,హనుమకొండలలోని తెనుగుగ్రంథాలయములవారంతకుపు పాఠకుల సౌకర్యమునకు విద్యుద్దీపములమర్చుకొనుచున్నారు వీలుపడలేదు— నీటిపంపులు భద్రకాళిచెరువునుండి తెచ్చి వరంగల్లు హనుమకొండ చెరువులనీరులభింపక యిబ్బందిపడు పౌరుల సౌకర్యమునకై అనుకొనెడి ఈ వత్సరారంభమునుండి ప్రయత్నములు జరుగుచున్నవి— ప్రభుత్వమువారికి పిండిముతకనీరు పోవుటకు గొట్టములు కట్టుచున్నారు— నల్లాలగుట్టకడ నీరునిలువచేయు తొట్టికట్టప్రయత్నములు జరుగుచున్నవి— ౧౯౩౭ ఫసలి ఆరంభమునుండి మొదలిడిన ఈ నీటిపంపులపని బహుశః ౧౯౪౭ ఫసలి తుదిమాసములో పూర్తియై ఈ పౌరీటి నగరములకు జలసౌఖ్యము అందించగలదని ప్రజలుఆశించుచున్నారు— హనుమకొండ వరంగల్లునగరములు గ్రామములుగుటచే కొన్నిపేటలలో బావులుగూడలేవు— వేసవిలోసాధారణముగ నీరుండదు— ఉన్ననీరు దాహమునకు పనికిరాని గ్రామములలో కొలనుటాటిమువంటి క్షారజలము— ఇకరెండుసంవత్సరములలో నీటికరువు తీరి ఈ రెండునగరములు సర్వసౌఖ్యకరములుగ కాగలవు— దయాపయాలగు దొరతనమువారు విశేషముగా ధనము వెచ్చించి ప్రజోపయోగము కొరకు గావించు ఈనగరసౌకర్యము నకు విశేషించి ఉపయోగకరములు—

సచ్చిదానంద స్వాములవారి రాక

గతవారము ఇచటికి సచ్చిదానంద యోగీశ్వరులవారు హనుమకొండకు విచ్చేసి నాలుగైదుదినములు వేదాంతములు, యోగము ప్రాణాయామములు హిందూ దేవాలయ నిర్మాణరహస్యములుగూర్చి మిగుల సుబోధకముగా జనసామాన్యమునకు తెలియునటుల తేటతెలుగు మాటలలో నుపన్యసించిరి గ్రామములోని విద్యార్థులు వారిమాటలలో నుపన్యసించిరి గ్రామములోని విద్యార్థులు వారి యనుభవపూర్వకములగు ఉపన్యాసములవిని మిగుల ఆనందించిరి వారిస్వామిస్థలము తెలుగు జీవబ్రహ్మైక్య వేదాంతగ్రంథములు గూడ విరివిగా కొని గౌరవించిరి ఇటనుండి వారు వరంగల్లు భువనగిరి మీదుగా హైదరాబాదునకు వెడలనున్నారు ఈతరవనస్సునందుండియు అద్భుత ప్రబోధముగావించి బుధుల రహస్య సర్వములు తేటతెలుగు మాటలలో ప్రజల ఈమహనీయులవలన గ్రామములో నంచి ప్రబోధము కలిగినది

మండల సంఘస్థాపన ప్రయత్నము

ఈనెల తుదివారములో ఆంధ్ర కేంద్ర సంఘమునకు సంబంధించిన మండలసంఘము స్థాపించుటకు ఇచ్చటగొప్పసభ స్థాపించి ప్రముఖులు శ్రీయుత వద్దిరాజు రాజేశ్వరరావు గారి గృహమున జరుగునని ఆంధ్ర మహాసభాధ్యక్షులు ప్రకటించిరి ఓరుగల్లు మండలము నక్కలొలది ఉద్యోగ్యమున చేయుటకొరకుంగి తనదాంధ్రత్వము నిలుపుకొనునని ఆశించిరిమి కాని యిచటి నాయకులకును కేంద్రసంఘమువకును జరిగిన ఉత్తరప్రత్యుత్తరములవలన తాత్కాలికముగ నీప్రయత్నము విరమింపబడినటుల స్పష్టముగా తెలిసినది సంఘసంస్కారవిషయముల ఆంధ్రసభలలో చర్చింపమని జవాబుదారి వహించవలెనని కేంద్రసంఘము బంధమగు మండలసంఘము నెలకొల్పబడలేదని యిచటి ప్రముఖులు కొందరు ఈవిషయములో కార్యకారిణిసంఘ నిర్ణయముగానిది తామెట్లు చెప్పగలమని అధ్యక్షులు సెలవిచ్చినట్లును ఆసమయము గడచిపోయినది మండలసంఘస్థాపనము జరుగలేదని ఇచటివారభిప్రాయపడినట్లును చెప్పుకొనుచున్నారు ఏ యంశమునైన ఆంధ్రసభలో చర్చించవచ్చును ప్రతినిధులు దానిని బహుమతిచే త్రోసివేయవచ్చును లేదా తీర్మానింపవచ్చునుగదా! ఇచటి ఏల పెద్దలు మండలసంఘస్థాపనమునకు సంస్కరణోద్యమము ప్రతిబంధకముగా పెట్టుకొనిరో తెలియకున్నది ఇంతలో మండలసంఘము నెలకొల్పబడు ప్రయత్నములు సఫలమగునటుల లేదు

వినాయకుని పెండ్లికి వేయి విఘ్నములు

గడచిన వినాయక చతుర్థి ఉత్సవముతో ఉత్సర్జనము గావింపదగిన వినాయకుడు యథాస్థానమున విశ్రాంతిగొనుచున్నాడు ఇంతవఱకీ వ్యవహారము పరిష్కరింపబడలేదు, కాలేజి చెంతగల దిరిగాముండుగా వెనుకటివలె ఉత్సవము సాగించెదమని హిందువుల యభిప్రాయము ఎన్నడుగాని దరగాముండుగా ఉత్సవముపోవు ఆచారములేదు కాలేజి ప్రక్కనుండి పోవలెయునని మహమ్మదీయులు వ్యవహారములు జరుగుచున్నారు అటువారసులు గడచినను వ్యవహారము పరిష్కారముగాలేదు ఇక ఆటువారసములలో బహిష్కారముకొనిరో ముందు వినాయకచతుర్థికి పూర్వ వినాయకునికి ప్రాణప్రతిష్టగావించి పూజాదికములు జరుపుదురో ఆస్థానమున క్రొత్తవినాయకుని చేర్చి యీ యుయపురి ఉత్సర్జనమునకు మరల ప్రయత్నించుదురో చూడవలసి యున్నది హిందువులైనను ఉత్సవము ఎటులేగిననేమియని తలంచినచో ఇంత వ్యయప్రయాస లేకపోవునుగదా

—

గోలకొండ కథలసంచిక

చందాదారులకు	వెల రు	౧-౦-౦
ఇతరులకు	” ”	౨-౦-౦

వర్ణభేదము లేకుండ అందరు పాల్గొనుట

శ్రీ అంజనేయస్వామి జయంతి మహోత్సవము ఆలేరు

ఈ ఈశ్వరసంవత్సర చైత్రశు॥ ౧౫ సోమ ౧౬ ది ౨౬—౪—౩౭ శనివారము రోజున శ్రీ పాండురంగ భక్తభజనసమాజము, వైశ్య సంఘమువారు మావళేరుగ్రామమున శ్రీ అంజనేయస్వామి జయంతిమహోత్సవము పోయినసం॥ మునకన్న వైభవముగాజరిపిరి— దీనికొరకు నిమ్మచెట్లలో చీలిపోయిన రెండుభజనపాకీలు మూలకపాత్రగా చేయబడెను— శ్రీస్వామివారిదేవళము భజనమందిరమును అతి వైభవముగా నలంకరింపబడినవి— రహదారి ప్రక్కయందు రంగకాగితములచే పందిరి అలంకరింపబడినవి వివిధవర్ణముల తోరణములు కట్టబడినవి— ఈ ఉత్సవములో జాతిభేదములేక రెండుమూడు వందలమంది పాల్గొనిరి— శనివారము రాత్రి౧౦ మండి ఏజానుహనువాడు మేళతాళములతో స్వామి పల్లకి చుండ దేవునివూరేగింపు దర్శనము మొదలు ౩ గంటలవరకు జరుపబడినది— ప్రయాణంటివారు దేవునికి మంగళహారతులు, సుప్రభములు టెంకాయలు సమర్పించిరి— ఆదివారము ఉదయము ౯గంటలకు రాజపేట సంస్థానమునుండి వైశ్యభజనసంఘమువారు ౨౦మంది వచ్చి పాల్గొనిరి— పలహారములు భోజనములలో యూపూరివైశ్యులు బ్రాహ్మణులు స్త్రీ పురుషులు ౩ంతలో రెండువందలమంది పాల్గొని మధ్యాహ్నము ౪గంటలకు ౨౦౦మందిబీదవారలకు అన్నదానము చేసిరి— మళ్లి రాత్రి ౧౦గంటలకు దేవునిపూరేగింపు జరుపబడినది— సోమవారముకోజు రాత్రి ౯గంటలకు హరికథాకాలక్షేపము జరుపబడినది— ఈకార్యక్రమ ప్రయత్నించి ముందంజవేసిన మ॥ రా॥ రాయికంటి నారాయణశెట్టి, మ॥ రా॥ పుల్లూరి నారాయణశెట్టి, మ॥రా॥ తమ్మిశెట్టి విశ్వనాథగుప్త మ॥ రా॥ తాటికొండ క్రిష్ణయ్యగుప్త,మ॥రా॥ మొద్దుఅదితయ్యగుప్త వీరలయిమునకు ప్రశంసనీయులు ఈభజనమందిరము దేవాలయమునందే కొన్నివందలుకర్చుచేసి ప్రత్యేకముగా నిర్మించిరి ప్రతి సోమవారము భజనలు జరుగును— ౫౦మంది సభ్యులుగలరు ప్రతినెల రు ౩౦ లచందానాలుఅగును— ఇందులో మంజీరులతాళములు గంజీరలు చిరుతలు, హార్మనీ, తబలా యింకపూజారి పరికరములు కలవు— ప్రతి అమావాస్యనాడు వైశ్యసమావేశము జరుగును అప్పుడు ఎన్నికలు జరుగును— ఒకసారి జమాకర్చునివేదికను ప్రకటించవలెనని కార్యదర్శిని కోరుచున్నాను

ఇట్లు కొడిక్యాల నారాయణగుప్త (ఆలేరు)

—

ప్రకటన

(సహాయకు నవాబుతు బల్దియా - హైదరాబాదు)

౧౩౪౭ ఫసలినుండి ౧౩౪౯ ఫసలివరకు పురపాలకసంఘము ఎన్నికలు

పురపాలకసంఘము మెంబర్లను వార్డు (మొహల్లా)ల ఎన్నికల విషయమై పురపాలకసంఘ చట్టములోని ౨వ దఫా జిమ్నలో ౧౦ననుసరించి ఏర్పడిన తేది ౧౩౪౭ ఫసలి ౧౫ తేదినుండి కొన్ని కారణములచే ౧౫తేదీకి ౧౩౪౭ ఫసలి వాయిదా చేయనైనది. ఇట్లు ౧౩౪౭ ఫసలి ఖుర్దాదు ౨౪ వ తేది.

పురపాలక సంఘాధ్యక్షుడు

వర్షవిపక్షణలేని అన్నదానము

శ్రీరామోత్సవములు

[విలేఖరి]

పన్నుల హెచ్చింపు

కొడంగల్ ౨౫-౩-౧౩౪౬

ఈసంవత్సర మీ తాలూకాయందు యింటపన్ను, తెలుతురుపన్నులో రూపాయికి రెండు అణాలచొప్పున యెక్కువచేయబడినది. అడావుమార్గము లెక్కువగా లేని యీగ్రామమందు మొదటినుండియు కష్టముగనుండెను—ఇప్పుడు ప్రజలు క్రొత్తపన్నును భరింపలేక మిక్కిలి కష్టపడుచున్నారు

వర్షము

నాలుగురోజులనుండి రోజూ వర్షము కురియుచున్నది. ఈ యకాలవర్షమువల్ల వరిపైరు చేతికివచ్చి కళలములు [illegible] చేయుచున్నారు— ఇట్టియకాలవృష్టి యుండు సకాలమున వర్షము లేకుండ చేయునేమోయను భీతిగలిగింపజేయుచున్నది

శ్రీ సీతాకళ్యాణము

శ్రీ కేశవదేవాలయమున శ్రీలోష్టూరి రాఘవాచార్యులచే శ్రీసీతాకళ్యాణ మహోత్సవము అతివైభవమున సవైదికముగా మూడురోజులు చైత్రశుద్ధ ౧౦ మొదలు ౧౨ దశమివరకు జరుపబడినది— ఈగ్రామమునందు శ్రీ సీతాకళ్యాణ మహోత్సవము జరుగుటకిదియే మొదటిసారి చైత్రశుద్ధ మొదలు దశమివరకు శ్రీమదాంధ్ర వాల్మీకి రామాయణము బాలకాండము పురాణముగా చదివి చెప్పబడినది— ఆ యీ మూడురోజులు బ్రాహ్మణసంతర్పణము జరుగుటయే గాక ప్రత్యేకముగ సుమారు అయిదువందల బీదలకు వర్ణవివక్షత లేకుండ అన్నదానము చేయబడినది— సాయంత్రము జరుపబడిన సభయందు శ్రీమదాచార్యులవారు స్వరచితపద్యములను శ్రీ కేశవస్వామిపేర శతకరూపమున వ్రాయబడిన కొన్నింటిని చదివినించిరి— ఆ శతకము శ్రీ కేశవస్వామికి కృతియిచ్చి నివేదింపబడినది— తదుపరి శ్రీసీతారామ విగ్రహములను శ్రీమదాంధ్ర వాల్మీకిరామాయణముతో సహా పాలకీయందుంచి ఉత్సవము తీయబడినది— సుమారు రాత్రి ౧౨ ఘంటలకుత్సవము పరిసమాప్తినొందినది—


మోసపోకుడు

T కస్తూరికి సరిపోలుచు, నకలు మందులుచేయుట ప్రారంభించినారు కావున కస్తూరికొనునపుడు T మార్కుగల డబ్బీనిపరీక్షించుడు లేదేని మోసము జరుగును. కస్తూరి అమ్మువారందరివద్ద T యూర్కుపీసాంగులుగా లభించగలదు.

మేనేజర్ 'టి' కస్తూరిహౌస్
ఘాన్సీరాంపేలింగ్,
సిద్దంబరు బజారు హైదరాబాదు దక్కన్

వర్షముచే రైలుమార్గములు చెడిపోవుట

మొన్నటి వర్షమువలన మ. ఘ. వ నిజాంస్టేటు రైలులైను ఖాజీపేట బల్లార్షా సెక్షన్ పెద్దపల్లి—రాఘవాపురముల మధ్య ఏప్రిలు ౨౩వ తేదీ ఉదయం గం ౭—౩౦ లకు చెడిపోయి రాకపోకలు ఆగిపోయియుండెను. ప్రయాణీకులకు నష్టములు కలుగకుండ ఏర్పాటుచేయబడినవి. ఖాజీపేట సెక్షన్ ౧౩ వ గాము రఘునాథపల్లిమధ్య ఏప్రిలు ౨౩వ తేదివాడు రైలుమార్గము చెడిపోయియుండెను. రాకపోకలు ఆగకుండ వేరుమార్గముల ప్రయాణీకులు వెళ్లు ఏర్పాటుచేయబడెను. చెడిపోయినమార్గము బాగుచేయించి ఏప్రిలు ౨౫వ తేదీ మధ్యాహ్నమునకు తిరిగి రాకపోకల సౌకర్యములు కల్పించినట్లు రైల్వే శాఖవారు తెల్పుచున్నారు



గోలకొండ పత్రిక

ధాతనామ సంవత్సర చైత్ర బ ౪

గురువారము

నిజాంరాష్ట్రీయ వితంతువివాహ సంస్కరణ మహాసభ

మన తెలంగాణా ప్రాంతమందు సంఘసంస్కరణాభిలాషములు చక్కగా నాటుకొనినట్లు సూచనలు ఎన్నో తరములు కనిపించుచున్నవి. ఇటీవల గ్రామములలో కూడ వితంతువివాహములు జనుల ఆమోదముతో జరుగుచున్నట్లు వార్తలు విశేషముగ తెల్పుచున్నవి. పోయిన నెల పదునైదవ తేదిలో సూర్యాపేటలో జరిగిన వితంతువివాహసంబంధమును ఊరేగింపనందు గ్రామజనులు దరిసెను చూపుట గమనించదగినది. ఇటీవల ఈసంచికయందు నల్లగొండ తాలూకా మంగళపల్లి గ్రామములో జరిగిన వితంతువివాహములో కూడ గ్రామములోని పెద్దలందరును వాల్గొనినట్లు చెప్పబడినది. హరిజనోద్ధరణోద్యమవిషయములో కూడ మన తెలంగాణా ప్రాంతము గొడ్డుపోలేదు. నల్లగొండ జిల్లాలోను, వరంగల్లు జిల్లాలోను ఇటీవల మాలమాదిగలను తరతరలనుగా చేయుటకై చేయబడుచున్న ప్రచారము అనేకులకండ్లను తెరుచుచున్నట్లు మాకు హాజరగ తెలియుచున్నది. ఆప్రచారఫలితముగా గ్రామజనుల హృదయములలో కూడ జన్మవల్లనే కొందరు అస్పృశ్యులు అను భావము ఛిన్నమైపోవుచున్నది. పలువురు మాలమాదిగలు తక్కిన హిందువులతోపాటు బావులను దేవాలయములను ఉపయోగించుకొనుటకు అర్హులను భావము దృఢముగా నాటుకొనుచున్నది. సనాతనులు ఎంత మొండిపట్టు పట్టినను ఈ మహాప్రవాహమును ఆపలేరని నమ్మవచ్చును. ఈ సంచికయందును దీనికిముందు రెండుమూడుసంచికలలోను ప్రకటించబడిన తెలంగాణావార్తలయందు ఈఅభిప్రాయమునకు కావలసినంత నిదర్శనము కలదు.

ఇదంతయుండగా, గత సాల్గుణ బహుళ అష్టమినాడు మహబూబునగర ముల్లాకాలోనిదగు కింనెల్లండ గ్రామములో అతి బాల్యవివాహములు, వరవిక్రయ కన్యాశుల్కములు, కట్నములు, దుర్వ్యయములు — ఇవి సంఘశ్రేయమున కంతరాయములు గనుక వీటినిరద్దుపరచు నుద్దేశ్యముతో ఒకసంఘమేర్పరచబడిన వృత్తాంతము గతసంచికయందు ప్రకటించబడినది. ఇదిచాలసంతోషకరమైన విషయము. అతిబాల్యవివాహములను జరుగకుండ చేయుటకై ఆంధ్రమహాసభా స్థాయిసంఘము యొక్క శాఖగా నొక కేంద్రసంఘమేర్పడి పనిచేయుటవలన చాలలాభముండగలదని మేమిదివరలో ఒకసందర్భమున సూచించియుంటిమి. కందిబండ గ్రామములో నిప్పుడేర్పడిన సంఘము అట్టికేంద్రసంఘము కాగల్గినను కాజాలకున్నను ఒక్క అతిబాల్యవివాహములు మాత్రమేగాక, వరవిక్రయకన్యాశుల్కములు, కట్నములు, దుర్వ్యయములు మున్నగువాటి విషయములో గూడ గట్టిప్రతికూలప్రచారము చేయుటకు అందుబాటులోనున్న ప్రాంత్రము మట్టుకైనను చేయబూనుట సంతోషింపదగిన విషయము. ఈసంఘముపసందర్భమున నేర్పడెనో ఆవివాహము ఈసంఘము యొక్క ఆశయములకు ఎంతమాత్రము అనుకూలముగ జరిగెనదో తెలియుటలేదు కాని ఇకముందు ఈసంఘమువారు తమ ప్రాంతమందు మొదట దృష్టిని కేంద్రీకరించి ప్రతివివాహమునకు పూర్వమే జాగ్రత్త వహించి, మంచిప్రచారముచేసి ఆవివాహములన్నియు సదాదర్శములకనుగుణముగా జరుగునట్లు ప్రత్యేకశ్రద్ధ వహించవలసియుండును. ఇట్లు ఈసంఘము క్రియలో సత్యమైన శ్రద్ధయు, దృఢమైనపట్టుదలయు వహించునేని, నిజముగా ఆసంఘమేర్పడినరోజు మననిజాంరాష్ట్రాంధ్రోద్యమ చరిత్రయందు ఒకగణనీయమైన దినముగ పరిగణింపబడుటకర్హతను పొందగలదు. ఏవిధముగనైనను ఈసంఘము ఆంధ్రమహాసభాస్థాయిసంఘముతోనొక సంబంధము కలిగియుండుట కోరదగినది.

మొత్తముమీద తెలంగాణాప్రాంతమందు సంస్కరణభావములు జనసామాన్యమందు పెంపొందుచున్నందుకు సంతోషించుచున్నాము. జనసామాన్యహృదయమందు నాటుకొన్న దానిని ఊడబెరుకుట అసాధ్యమగును.

భారతసేవాసదనము

ముషీరాబాదు భారతసేవాసదన సంస్థాపిక డి. పి. దేవిగారు ఇట్లు వ్రాయుచున్నారు — ౨౬-౪-౧౯౩౭ తేది సోమవారము సాయంత్రము ౬॥ గంటలకు భారతసేవాసదనం యొక్క అనాథబాలిక రాంబాయిని కాజీపేట నివాసులు భద్ర్వేకైన ఇంజనీయరు ఇన్స్పెక్టరు శ్రీనాస్ విజయరంగం మొదలియారు గారికిచ్చి వివాహము నెరవేర్చుటైనది.

దోపకుస్సులకై ప్రభుత్వవ్యయము

నయ్యదుమహాసేజ్ జనక్ అనువతడు తనజన్మస్థానము వెళ్లుచున్నందున అతనిప్రయాణవ్యయములకై రు ౨౫౦లు కన్నాద్ను, నయ్యదు నూరు, నయ్యదుఅబ్బాస్ అను వారిప్రయాణవ్యయముకొరకై ఒక్కొక్కరికి చెరి ౨౫౦లు కల్గిను ప్రభుత్వమువారు అంగీకరించిరి.

ప్రధానామాత్యుని ఇంగ్లాండు ప్రయాణము

హైదరాబాదు, ఖుర్దాదు ౧౭

చక్రవర్తిగారి పట్టాభిషేక మహోత్సవమునందు పాల్గొనుటకు రైట్ ఆనర్ బుల్ నవాబు సర్ హైదరునవాజ్ జంగు బహద్దరుగారు తనభార్యతో సహా యూరోపు ప్రయాణమై ౨౦-౧౦ లక నగరమునుండి బయలుదేరిరి. వీరికి ఆహ్వానము వచ్చియున్నందున వీరు హైదరాబాదు ప్రభుత్వప్రతినిధిగా వెళ్లుచున్నారు. వీరితోబాటు మాల్వీమిర్జా అలీయార్ ఖాన్ గారును మౌల్వీఖాజా మొయినొద్దీన్ అన్సారిగారును, శ్రీయుత పరమేశ్వర అయ్యరుగారును, ఇద్దరు అంగరక్షకభటులును యింకొకొందరు బాబాసాహెబు వారు వెంటవెళ్లుదురు ఖలం దారు వీరివెంట నేరియున్నది.

ప్రజాపక్ష విద్యామహాసభ

హైదరాబాదు, ఖుర్దాదు ౧౯

ఇటీవల జరిగిన ప్రజాపక్ష విద్యామహాసభా నిర్ణయమున దీనిగావించిన తీర్మానము ననుసరించి స్థాయిసంఘసభ్యులు జిల్లాలసర్యటనము చేయుచున్నారనియు, జిల్లాసంఘములను స్థాపించుకొనియు, వీరందరు జిల్లాలలో వేసవికాలపు సెలవుల తలదియున్నారనియు తెలియుచున్నది.

ఉద్యోగ విషయములు

వరంగల్ సెషన్ న్యాయస్థానములో అభియోగముల సంఖ్య హెచ్చినందున సహాయము గానింకొకరిని నియమింతురని తెలియుచున్నది.

జూడిషియల్ కమిటీసభ్యులగు నవాబు నిజామ్ యార్జంగుబహద్దురుగారి ఉద్యోగకాలములో ౧౯౩౭ అక్టోబరు ౫౮ తేదివరకు హెచ్చించిరి.

వరంగలు కళాశాల ప్రధానోపాధ్యాయులగు మౌల్వీ అబ్దుల్ అజీజుఖాన్ గారు ౧౩౪౬ ఫసలి అమర్దాదు నెలనుండి మరుసటి మాసముల సెలవుపై వెళ్లెదరనియు, సెలవుతీరగనే ఉద్యోగమునుండి విరమింతురనియు తెలియుచున్నది.


జనరల్ ఇన్స్పెక్టింగు ఆఫీసరగు మౌల్వీ అంజుఅలీఖాన్ గారిని హైకోర్టు న్యాయమూర్తిగ నియమించి విరిస్థానే మౌల్వీమిర్జా షరత్తుల్లాబేగు (సెషన్ జడ్జి మెదకు)గారిని నియమింతురని తెలియుచున్నది.

నగరఫౌజ్దారి రెండవ న్యాయాధికారియగు మౌల్వీ సయ్యదొద్దీన్ ఖాన్ గారు ఈరోజు (౧౯ ఖుర్దాదు) అల్పాభియోగ న్యాయస్థానము రెండవ న్యాయాధికారియగు మౌల్వీ అమీన్ ముల్లాసన్ (బస్మల్)గారినుండి పదవిని స్వీకరించి, అందువలన బస్మల్ గారు ఖుర్దాదు ౧౯ మెదకు ఎడిషనలు సెషన్ జడ్జిగా పనిచేయుచున్నారు.

మెకంజిగారి విద్యాప్రణాళికను నరిచూచుట కొరకై తెప్పించుటకుగాను, విద్యాశాఖాధ్యక్షులగు మౌల్వీజహీర్ మహమ్మదు ఖాన్ గారు, చీఫ్ ఇన్స్పెక్టింగు ఆఫీసరుగా నియమింపబడనున్నారని తెలియుచున్నది. అందువలన, ఉపాధ్యక్షుడగు మౌల్వీ సయ్యదు మహమ్మదు హుసేన్ (జాఫ్రి) గారు అధ్యక్షపదవిపై నియమింపబడుదురు.

విద్యాశాఖ నగర మెహతెమీమయగు మౌల్వీ సయ్యదలీ అక్బరుగారు విద్యాశాఖోపాధ్యక్షదర్శులుగా నుందురు.

బాలింనగరము జిల్లా న్యాయాధికారియగు మౌల్వీ ఉమాముద్దీన్ గారు, హైకోర్టు కార్యదర్శిపదవిని మౌల్వీ మహమ్మదు భాయిగారినుండి ఖుర్దాదు ౧౭వ తేదినాడు స్వీకరించిరి.



యువజనసంఘము

సీలుఖానా — హైదరాబాదు

సీల్ఖానాలోని కొందరుయువకులు శ్రీమాన్ పల్లెటి రంగాచార్యులగారి అధ్యక్షతక్రింద సమావేశమై ఒకసంఘమును వైశాఖ ౧౩-౪-౧౯౩౭ నాడు స్థాపించిరి. ప్రథమమున ౧౫ చందాదారులతో ప్రారంభింపబడినను, నేడు యీసంఘమునందు ౫౦ మంది చందాదారులుగలరు.

ఈసంఘముక్రింద (౧) వ్యాయామిరిటర్ సోర్టు (౨) ఉచితపత్రికా పఠనశాల (౩) గ్రంథాలయము [౪] "విజయ" యను లిఖితమాసపత్రిక యున్నది.

పత్రికా పఠనశాలకు, [౧] ఆంధ్రదినపత్రిక, [౨] కృష్ణాపత్రిక [౩] భారతిమాసపత్రిక [౪] గోలకొండపత్రిక, [౫] ఇండియన్ ఎక్స్ప్రెస్ దినపత్రిక, [౬] బొంబాయి క్రానికల్ వారపత్రిక, [౭] రహెబరే దక్కన్ దినఉర్దు [౮] పత్త్రు దిన-ఉర్దు, [౯] చిల్డ్రెన్ న్యూస్ మాసపత్రిక, [౧౦] ఆర్యగజెటు వారపత్రికలు ధర్మాత్ములచే ఉచితముగనొసంగబడుచున్నవి దినమునకు సగటుగా ౨౫ మంది చందాదార్లు ఇతరులువచ్చి పత్రికలు చదువుదురు.

గ్రంథాలయమునందు దానపూర్వకముగరాబడినవి గ్రంథములు ౨౩౦ కలవు. సంవత్సరము చందా ౧-౪-౦ మాత్రమే.

సంఘము తనకృషిని "విజయ" యను లిఖితమాసపత్రికద్వారా వెల్లడిచేయుచున్నది. ఇందు ప్రత్యేకముగ ఆంధ్రమేగాక ఇంగ్లీషు, ఉర్దుభాషలయందు వ్యాసములు కథలు మొదలగునవి యుండును.

౧౫-౪-౩౭ నాడు ఇచ్చట ఆంధ్రగీర్వాణపాఠశాల వార్షికోత్సవమునకు దయచేసిన రాజాబహద్దరు పన్నాలాలుగారు, రాజాబహద్దరు గోవర్ధనలాలుగారు, రాజాబంకటలాలుగారు మేము యీసంఘమును వీక్షించుటకు దయచేయవలసినదని కోరుటతోడనే వచ్చి యీసంఘమునందు జరుగుచున్న పనులన్నియు విమర్శనాదృష్టితో వీక్షించి, బాలుర, యువకులచే స్థాపింపబడి ఎవరిసహాయ్యము నపేక్షింపకయే సట్టుదలతో పనిచేయుచు, యభివృద్ధికి తెచ్చుచున్నందులకు సంతోషించి తమయభిప్రాయమును రిపోర్టుపుస్తకమునందు లిఖించిరి. ఇందియేగాక రాజాబహద్దరు పన్నాలాలుగారు గ్రంథములకుగాను రు ౨౫లు రాజాబంకటలాలుగారు రు ౨౧లు, శ్రీయుత దెబ్బడ భూపయ్యగారు రు ౫లు, శ్రీయుత పద్మాబాంతయ్యగారు రు ౫లు యిచ్చుటకు వాగ్దత్తము చేసిరి ఇదే సమయమందు కొందరువిద్యార్థులు మేము కొరవిజే చందాదార్లుగా చేరిరి.

సంఘమునెటుల యభివృద్ధికి తెచ్చుటనుగురించి సలహాలిచ్చినందులకు ముఖ్యముగా యీసంఘము బీదతనమునగ్రహించి ధనసహాయ్యము చేసిన దాతలందరికి యువజనసంఘసభ్యులు అనేకవందనము లాచరించుచున్నారు.

భృతులు

అలహాబేగం అనునామెకు రు ౧౦లు హాలీ బులు, ఖదీరొద్దీన్ అనువారికి నెల ౧కి రు౫లు హాలీలు ఆజన్మాంతము ముచ్చుచుండవలెనని ప్రభుత్వమువారు ఆజ్ఞాపించిరి.

వకీలుకు రెండుఅణాల జుర్మానా

ఒకవకీలును నగరపోలీసువారు వారిచట్టములోనిదఫా ౭౨ క్రింద నగరఫౌజ్దారి న్యాయస్థానములో చాలానుచేసిరి. న్యాయాధికారియగు నవాబు సయ్యదుమహమ్మదు మెహిదీహుసేన్ ఖాన్ గారు, రెండుఅణాల జుర్మానా విధించిరి.



మఱదికి విషముపెట్టిన వదినె

తత్ఫలితముగ చంపబడుట

కొన్ని రోజుల క్రిందట చనిపోయిన ఆమె వాడు తనవదినెయగు లీలావతి పరపురుషునితో సంభాషించుచుండుటను ఇతనిమీదట ఆతనితో మాట్లాడకుండెను. పిమ్మట ఆ దినమున ఇంటికి పోయి జరిగిన వార్త చెప్పగా బాలుడు లీలావతి మఱదికి విషము కలిపిన మిఠాయినిచ్చెను. చనిపోయిన బాలుడు అబద్ధము చెప్పుట చేత లీలావతి బట్టబయలై, పరపురుషునితో సంబంధము పెట్టుకొని మఱదికి విషము పెట్టినది. ఈ కేసు విచారణ సెషన్సు జడ్జిగారి సమక్షమున జరిగి లీలావతికి మరణశిక్ష విధించిరి.

లక్షకుపైగా అపహరణ

హైదరాబాదు ఖుర్దాదు ౨౩ — మహబూబ్ నగరు జిల్లాకు సంబంధించిన ఖజానాలో ౧ లక్షరూపాయలకుపైగా అపహరింపబడినది. నగరపోలీసు వారు ఖాజాషరీఫును అరెస్టు చేసి నగర మెజిస్ట్రేటు న్యాయస్థానమునకప్పగించిరి. అబ్దుల్ సలాం పైనకూడా నేరారోపణ గావించి పరిశోధన చేయగ ఈరోజు అరెస్టు చేయబడెను. పోలీసువారు — దినముల దురుద్దేశము అంగీకరించబడెను. ఖాజాషరీఫు పక్షమున జమానతు విజ్ఞప్తి పెట్టుకొనబడెను. అబ్దుల్ సలాముమాత్రము ౧౦౦౦౦ల జమానతుపై విడుదల గావించిరి.

నిజాంరాష్ట్ర మహారాష్ట్ర మహాసభ

నిజాంరాష్ట్రములో మరట్వాడా ... జిల్లాపరిషత్తుల నిజాంరాష్ట్ర మహారాష్ట్ర మహాసభకు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదూర్ గారి ... అధ్యక్షత ... పండిత గోవిందరావు ... ప్రభుత్వము ... అనుమతి ... మహాసభ జరుగునని తెలుపబడినదేది ...

క్రొత్త సల్లాలకు మాటర పర్మిట్లు

హైదరాబాదు ఖుర్దాదు ౨౩ — ఇదివరకున్న సిక్లపంపులుగాక ఇకమీద క్రొత్తగా సిక్లపంపుల పెట్టుకొనుటకు మొత్తము ౭౦ మంది విజ్ఞప్తి పెట్టుకొనిరి. అందుకై ప్రభుత్వమువారు మాటయపద్ధతిని ప్రవేశపెట్ట తలచుచున్నట్లు తెలియుచున్నది. ఈపద్ధతికి ౨౦ మందిలో ౧౦ మంది ఒప్పుకొనిరట.

దొంగటపాల్ టికెట్లు

ముషీరాబాదు మరియు సుల్తాన్ బజారు పోస్టాఫీసులందు దొంగటపాలు టికెట్లు బెంగళూరులో తయారుచేసిన మంచి టికెట్లని మోసగించి అమ్ముచున్నారు. ఇవి పోలీసువారు స్వాధీనపరచుకొని బెంగళూరు టికెట్లను పరీక్షించి ... పరిశీలించుటకుగాను స్వాధీనపరచుకొనిన టికెట్లను ... పోలీసు సబ్ ఇన్స్పెక్టరు ... ఇన్స్పెక్టరు ... ఏర్పడియున్నారు.

సిక్సు మోటార్ల రోవలు

స్వంతముగా నడిపించుచున్న సిక్సు మోటారుల ... నాంపల్లి ... బస్సులు నగరమునుండి ... ఇసామియా బజారు ... సుల్తాన్ బజారు ... అఫ్జల్ గంజునుండి ముషీరాబాదు ... అంగీకరించిరి.

ఇండియామంత్రికి హైదరాబాదు

జీవరక్షాజ్ఞాన ప్రచారకమండలి విజ్ఞప్తి

జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలి యొక్క అధ్యక్షులగు దివాన్ బహదూర్ అరవముదయ్యంగారికి, యీ మండలివారు జార్జి సార్వభౌముని పట్టాభిషేక మహోత్సవ సమయమున జరుపు "ఎద్దును కాల్చుట" (Ox Roasting) అను అమానుషమైన కృత్యమును ... భారతీయ ... విజ్ఞప్తి చేయుటకై అధికారము ... పంపరేదు.

శ్రీరామ భక్తసమాజము

(విలేఖరి)

వాంపల్లి, హైదరాబాదు

శ్రీ సమాజపక్షమున సంవత్సరాదినుండి శ్రీరామనవమి అంతము, రా...రజ...వ నుండి ...వరకు శ్రీరామ వసంత నవరాత్ర్యుత్సవములు శ్రీయుత అక్కినేపల్లి జానకిరామారావు దేశముఖుగారి అధ్యక్షతక్రింద వాంపల్లిలోని హనుమద్దేవాలయమందు జరుపబడెను. ప్రతిరోజు ఉదయము సాయంకాలములందు సహస్రనామార్చన వాల్మీకి రామాయణ పారాయణము చేయబడెను. సాయంకాలము రామాయణ పురాణము జరిగెను. నిర్ణయింపబడిన కార్యక్రమము ననుసరించి, శ్రీయుతులు కంధంవాటి సత్యనారాయణగారి గానము, ఆదిపూడి సోమనాథరావుగారి "రామాయణము"ను గురించిన ఉపన్యాసము, మేఘదాసు దేవదాసుగారి "హనుమంతుడు రాముని సందర్శించుట" అనుహరికథా కాలక్షేపము, వాంపల్లి వ్యాయామమండలి వ్యాయామప్రదర్శనము, ఆంధ్రయువజన సంఘమువారి యొక్కయు, డి వి యల్, నరసింహారావుగారియొక్కయు, నాటక, ఏకపాత్రాభినయ ప్రదర్శనములును, బాలికలసంగీతము, హరినాగభూషణం, బి ఎ [ఎందరు] గారి గానసభ, వరుసగా ఒక్కొక్క రోజున జరుపబడెను. రాత్రి పూజానంతరము శ్రీరామాంజనేయ భక్తసమాజము వాంపల్లివారు కొన్నిదినములును, దేవీశాంబ మహారాష్ట్ర భజనమండలివారు కొన్నిదినములును, విశ్వేశ్వరభక్తసమాజము, వీణావారు కొన్నిదినములును భజనలు చేసిరి. బాలికప్రదర్శనము అదనమునను, శ్రీయుత హరినాగభూషణంగారి గానసభావసానమునను హైదరాబాదు పట్టణము అందలి వివిధ ప్రాంతములనుండి జనులు విస్తారముగావచ్చిరి. చివరిదినమున సుమారు వేయిమంది బీదలకన్నదానము చేయబడెను. ఈ ఉత్సవము జయప్రదమైనది. వాంపల్లి, మహాపల్లి వల్లభదాసు ఇండ్లలోని ఆంధ్రులందరును హామమాజ...యుండవలెకొందరు స్నేహితులును చందాలనిచ్చిరి. మొత్తము మీద సుమారు రెండు వందల రూపాయలు వ్యయమయ్యెను. శ్రీయుత డాక్టరు కామేశ్వరరావు డి ఎస్.సి, పెనుమర్తి సూర్యనారాయణ, కొండూరి రామలింగయ్యశాస్త్రి, వ్యాకరణము కామేశ్వరరావు, మల్లారి సత్యనారాయణగారు ... తమ మనోధనములతో ... చేసిరి. పైనవివరింపబడిన ప్రాంతము అందలి, తదితర ఆంధ్రులును, ఆంధ్రేతరులును తమ ఆదర్శము ను అనుసరించి పాల్గొనిరి. హైదరాబాదు నగరలి ఆంధ్రులందరును తమ ..., వ్యక్తిగత ఉత్సవముల జయప్రదము గావించిరి.

విశేషములు

శ్రీయుత హరినాగభూషణంగారి గానసభా నంతరము వారికి పెమ్మదవలి ఆగస్త్య సుమారు ... చేయు పట్లేము సం... అన్నియు... బహుమానమును సమర్పించబడినది ... రాగముల...లోను ... శ్రీయుత ... సత్యనారాయణగారి వద్ద సంగీత మభ్యసించుచున్న డాక్టరు కామేశ్వరరావుగారి ... యొక్క గానము సభాసదులను ప్రత్యేక ... అధారరోజున బీదలకన్నదానము ... డాక్టరు కామేశ్వరరావు ... గొప్పవారలు లోకసాధారణముగు ... స్వయముగ ... యుండెను.

బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీరామజయంతి

[విలేఖరి]

౧౯-౪-౩౭

నేడు ప్రతిసంవత్సరమువలె శ్రీరామ జయంత్యుత్సవము బాలికల ఉన్నతపాఠశాల (సుల్తాను బజారు)లో జరిగినది-శ్రీయుత వడింపల్లి జానకిరామయ్యగారు అగ్రాసనాధిపత్యము వహించిరి జయజయ బాలిక శ్రీరామస్తవము కొన్ని శ్లోకములు జరిపినది శ్రీమతి నందగిరి యిందిరాదేవి రామాయణముమన ఆదర్శక్షేత్రము(?)ను గూర్చి విపులముగా నుపన్యసించెను శ్రీమతి ఎ-సుందరమ్మగారు వీణాగానము చేసిరి-శ్రీయుత కె రామమూర్తిగారు రామదాసు నిర్బంధము నేకపాత్రాభినయ మొనర్చిరి. శ్రీమాన్ సి. రంగాచార్యులుగారు సీతాకల్యాణము ప్రవచనము గావించిరి శ్రీయుత నడ్లకొండ నరసింహరావుగారు పురాణీపల పాఠశాలలో నీయబడిన "ఉత్తమ బాలిక" ఎవరనుప్రశ్నపై ఉత్తమబాలికగా సెన్నుకొనబడుటయు వినివలనగలిగిన ప్రయోజనములను విపులముగానుపన్యసించిరి. నాల్గవఫారము విద్యార్థినులు ఉత్తమబాలికగా యెన్నుకొనబడిన తెనుగరి ...లలితయను బాలికకు ప్రశంసాపత్రమునిచ్చిరి. కొన్ని గ్రంథములు గూడ పారితోషికమిచ్చిరి.

౧౨ సం॥ నిద్రపోలేదు

ఇంగ్లాండులో లార్డునస్ట్రీ దొరగారు పండ్రెండు సంవత్సరాలనుంచి నిద్రఅన్నమాట ఎరుగరు- కొనివారు ప్రతిరాత్రి పరుపుమీద పండుకొని న్యూసుపేపర్లు, పుస్తకాలు, క్రాస్ వర్డుపజిల్సు చూస్తుకోంటూ, చుట్టలుకాలుస్తూ రాత్రంతా కాలంగడుపుతారు- ఆమాత్రం విశ్రాంతితీసుకోకుంటే వారికిమరుసటిరోజు ఉల్లాసాగా వుండదట- వారు నిద్రకోసరమని గడచిన పండ్రెండు సంవత్సరాలలో నాపదివేల రూపాయలు వెచ్చించారట. కాని లాభంలేకపోయింది- ఇప్పటికైనా ఎవరైనా వారికి కొన్నిగంటలకాలము నిద్రపోయేటట్లు చేసినవారికి ఆ యిదుపౌండులు బహుమానం యిస్తారట వారి వయస్సుయిప్పుడు ౬౭ సంవత్సరాలంటాయి-

బ్ర. శ్రీ. హరి నాగభూషణము గారి సంగీత కాలక్షేపములు

తిరువయ్యూరులో జరిగిన శ్రీ త్యాగరాజోత్సవసందర్భమున బ్రహ్మశ్రీ హరి నాగభూషణం గారు ఆహ్వానింపబడి అచటనుండి వచ్చిరి. వీరు ఈ నెల ౧౧ తేదీ సాయంకాలము ౬ గం మొదలు ౯ గం వరకు సుల్తాను బజారునందు వీరి కాలక్షేపము జరుగును ప్రథమముగా జరిగినది. పండితగాత్రములు అనుకూలించిన అసామాన్యప్రజ్ఞను శ్రోతలందరు అనుభవించిరి. అప్పుడు కనుగొనిరి. అధ్యక్షులుగా వచ్చిన... వీరి కర్ణాటక గాన పాండిత్యము భక్తిరసపూరితముగా నుండెను. మృదంగము ... మగ హరికథాకాలక్షేపము చేసి గానమొనరించి శ్రీ త్యాగరాజ మహోత్సవమునకు ప్రతిష్ఠ యగు దివాన్ బహద్దూర్ అరగనుత అధ్యక్షంగా శ్రీ హరి నాగభూషణం గారిని ప్రశంసించిరి. అంధ్రమునకే కాని కన్నడ, తమిళము ... వహించిరి. తెలుగుభాష మాతృభాషగా గల శ్రీ నాగభూషణంగారు అభినయించి రచియింపబడిన శ్రీ త్యాగరాజకీర్తనలు చక్కగా భావ ప్రకటనమగునట్లు పాడి ఆనందింపజేసినందుకు వారికి మనము కృతజ్ఞతాభివందనములు ... యున్నదని వారు సెలవిచ్చిరి. మంజరి సరస్వతి శ్రీరాగము, చక్రవాకము, సింహేంద్రమధ్యమము మున్నగు రాగములతో కూడిన కీర్తనలు పాడి సభ్యులను తోడి రాగాలాపనచే సభ్యులను ఆనందింపజేసిరి.

సంగీతవిద్యయందు పండిత గాత్రములతో, ఆంధ్ర తమిళ కర్ణాటక దేశములందు అసమానగౌరవములొంది ఆంధ్రదేశప్రఖ్యాతులు దిక్కులు వ్యాపింపజేసిన ప్రతిభాసంపన్నులు, సన్మానపత్రములొంది సత్కారము చేసిరి. నిజాం కాలేజి సంస్కృత ప్రధానోపన్యాసకులగు శ్రీ సీతారామయ్య యం ఏ గారు నాగభూషణం గారియందు గల సంగీత సాహిత్య సమ్మేళనము చాల ప్రశంసనీయమని సెలవిచ్చిరి.

మరునాడు నేను సాయంత్రము ౭-౩౦ మొదలు ప్రొఫెసరు తనిశెట్టి వీరభద్రుడు యం ఏ ఎల్ టి గారి అధ్యక్షత క్రింద శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమున "సంగీతము—భక్తిమార్గము" అను విషయమును గురించి శ్రీ నాగభూషణంగారు సుమారు రెండుగంటలు గంభీరోపన్యాసమొసంగిరి. అధ్యక్షులగు శ్రీ వీరభద్రుడుగారు ఆరంభమందు శ్రీ నాగభూషణంగారిని గురించి చెప్పుచు వీరు ఆంధ్రదేశమందే గాక దక్షిణ దేశమునకూడ అనేక చోట్ల సన్మానములు పొందిరనియు, రమారమి రెండు సంవత్సరముల క్రితము బందరుపట్టణమునందు మహాసభజరిగి వీరిని సన్మానించిరనియు, తెలియజేసిరి. ఆంధ్రదేశమునందు సుమారు ఇరువదియైదు సంవత్సరముల క్రితము ప్రథమమున శ్రీ త్యాగరాజోత్సవము ప్రారంభించి వారిస్వంతఖర్చులపైననే ఇప్పటివరకు జయప్రదముగా జరుపుచు ఆంధ్రదేశమునకు ఇతరులకు మార్గదర్శకులైరని అధ్యక్షులు సెలవిచ్చిరి.

శ్రీ నాగభూషణంగారు తమ గంభీరోపన్యాసమునందు వేదకాలమునుండి నేటివరకును సంగీతము ఎట్టి మార్పులుపొందినదియు సూచించిరి. సంగీతశబ్దము మొదటలేదనియు. అది మొదట గాంధర్వవిద్యయని పిలువబడినదనియు చెప్పిరి. భరతుడు తన నాట్యశాస్త్రమున సంగీతశాస్త్రమును నామకరణము చేసెను. సంగీతము యొక్క ఆవశ్యకతను తెలియజేయుచు భగవంతుని ఆరాధనము స్తుతిరూపకముగ నిర్ణయించబడినదని సెలవిచ్చిరి. జయదేవుని అష్టపదులు శ్రీనారాయణ తీర్థులవారి తరంగములు భక్తిమార్గమును ప్రబోధించుచు అనుభావముచే ఏవిధముగా గానముచేయుచుండినో మనకు తెలియుననియు వాటిని అనేకవిధములుగా పాడుచుందురనియు చెప్పిరి. సంగీతత్రిమూర్తులని ఎన్నదగు శ్రీత్యాగయ ముత్తుస్వామిదీక్షితులు శ్యామశాస్త్రి కీర్తనలరచించి వాటిని గానముచేయు మార్గమును సూచన మనకు చూపిరి. వీరిలో త్యాగయ ఆంధ్రులనియు దక్షిణదేశమున ... ప్రఖ్యాతినంది జన్మించిరనియు, తక్కిన ఇరువురు ద్రావిడులనియు చెప్పిరి. శ్రీత్యాగరాయ కీర్తనలు భావపూరితములై భక్తిరసపూరితములై మనోరంజకములై తెలుగుభాషయందు వ్రాయబడినవి. దీక్షితులవారి కీర్తనలు సంస్కృత భాషయందు శివపరముగా వ్రాయబడినవియు శ్యామశాస్త్రిగారి కీర్తనలు తెలుగుభాషయందు శక్తిపరముగా వ్రాయబడినవనియు సెలవిచ్చిరి. వీటిని ఉదహరించుచు తమ శ్రావ్యగానముచే కీర్తనలను సభ్యులకు వినిపించిరి. వీరు మువ్వురు కీర్తనలను రచించినప్పటికిని ... ఆనందపరవశులుగా కలిగియుండుటచే వారిపేరు ... ప్రసిద్ధులైనవారున్నారు. సంగీత వాదమునకు భగవంతునిలో ఐక్యమగుటయే ముఖ్యమని శ్రీ వీరభద్రుడుగారు తమ ఉపసంహారోపన్యాసమునందు శ్రీ నాగభూషణంగారి ఉపన్యాసమును ప్రశంసించుచు వారు శ్రీ త్యాగరాయచరిత్ర, శంకరచరిత్ర హరికథారూపమున రచించిరనియు, వాటిని వినుభాగ్యమును త్వరలో కల్పించవలసినదని కోరిరి. ఆంగ్లభాషయందుకూడ నేడు స్పెయిను సిల్వను, మున్నగు మహాకవుల సంగీతము యొక్క శక్తిని వర్ణించిరని చెప్పుచు అందుకు తార్కాణముగ వారిగ్రంథములయందలి కొన్ని వాక్యములను వినిపించిరి. లలితకళలయందు సంగీతము చాల పవిత్రమైనదనియు, అది హృదయములో జొచ్చి మనలను రాగబంధ విముక్తులచేయు శక్తిగలదనియు ప్రాచీనవాక్యము అనుసరించిరి.

౧౮ తేదీ ఆదివారము సాయంకాలము ౬ గంటలు మొదలు ౯ గంటలవరకు నాంపల్లిలోని హనుమద్దేవాలయమునందు జరుపబడు శ్రీరామ ఉత్సవ సందర్భమున సంగీతకచ్చేరి గావించిరి. అందు ముఖ్యముగా షణ్ముఖప్రియ ఆనందభైరవి మున్నగు రాగములచే సభ్యులను ఆనందవార్ధిని ఓలలాడించిరి. నాంపల్లి వాస్తవ్యులు సభాంతరమున శ్రీ నాగభూషణం గారిని సత్కరించిరి.

౨౦ తేదీ మంగళవారము సాయంకాలము ౬ గంటలు మొదలుకొని ౧౦ గంటలవరకు గౌలిగూడెములోని శ్రీ రామభక్త సమాజము వారి ఆధ్వర్యము క్రింద శ్రీహరి నాగభూషణము గారు స్వరచితమగు పట్టాభిషేకమును హరికథారూపముగా గానముచేసిరి. శ్రీమాడభూషి వెంకటేశ్వర్లుగారు మార్దంగికులుగ నుండిరి. శ్రీ అక్యూతుగార్లు ఫిడేలువాయించిరి. శ్రీ నాగభూషణంపంతులుగారు తమ హరికథా కాలక్షేపముచే శ్రోతలను తన్మయులను గావించిరి. అంత్యమున సమాజము అధ్యక్ష్య శాస్త్రిగారు నాగభూషణంగారికి వందనములు సమర్పించిరి. సమాజమువారు వారిని తగురీతిని సన్మానించిరి.

ఉద్యమముగా నొక వారంరోజులు తమ యమ్మతసంగీతసాహిత్య కాలక్షేపములచే హైదరాబాదు పౌరులను ఆనందంలో ఓలలాడించిన వారికృతజ్ఞతలు శ్రీ నాగభూషణంగారికంతయు పాత్రులైరి.

"ముత్రిమండలి సభ్యుడు"

౧౨వ పేజి తరువాయి

తో తగ్గించుటగాంచినప్పుడు నేను వెల్లుల్లియొక్క గుణగణంబులయందు మనోవిశ్వాస మేర్పడినది. పూర్వపు ఆఖ్యాయికలన్నియు మూర్ఖ నమ్మకములని త్రోసివేయక వానిని పరిశోధనచేసి పరీక్షించవలెను. మీరు చేసిన ఇంకను మీ దేశములో పరిశోధన చేసి ఫలితములను సాధించుటకై వారిని (ఆ పరిశోధనయంతయు న్యూ ఢిల్లీ మెడికల్ సైన్సు రిసెర్చిలో చేయబడెను) ఇట్లు సంచారము చేయుచు తుదకు భారతీయ ఆహారతత్వపరిశోధనా సంస్థకు చెందిన శీతల ఎలిమెంటరీ (Biochemical Section of the Institute of Nutrition at Koonoor) చేరితిని. ప్రభుత్వము యొక్క మునిసిపల్ శాస్త్రపరిశోధనకు ఎక్కువ ఖర్చుచేయు ఇదియొకటే ఇక్కడ వెల్లుల్లినిగూర్చి విశేషముగా పరిశోధన చేయుచుండెను. దానిని ఇప్పుడు తెల్లఎలుకలకు పెట్టుచుండిరి.

వెల్లుల్లి ఇప్పుడు ప్రేగులలో క్రిములు జరుగకుండ చేయుటకును నెత్తుటిపోటు ఎక్కువగా నున్నప్పుడు తగ్గించుటకును కూడ చికిత్స చేయుటకై ఉపయోగించబడినట్లు చెప్పబడుచున్నది. ఒక చెడువాసనను ఇంకొక చెడువాసనతో కప్పుచున్నట్లు అటువంటి కనబడుటచే నేను సందేహించితిని. అచిన్న సాలియటు సైంటిస్టు తప్ప మరెవరు ఎలుకలకు పేగులలో క్రిములు ఉన్నవి లేనివి అను విషయమునుగూర్చి శ్రద్ధవహింతురు?

వారలు శ్రద్ధవహించినట్లే కనబడుచున్నది. ఆహారములో ఒకవిధమైన లోపముండుట వలన నూటికి ఒకపాలు కలుగుటచే దానిని చాలసరిగా కొలుచవచ్చునని తోచుచున్నది. లోపాలవలన రుమటిజము లేక ప్రాణవాయువుపోవుట— దీనివల్ల క్రిములు ఎంతయున్నది తెలుసుకొనవచ్చును. వెల్లుల్లి దానిని సగముకంటె తగ్గించినది. అ

వెల్లుల్లిని పచ్చిదిగాను మాంసముతో కలిపి వండినదిగాను సారాయి (ఆల్కహాలు) సారములో కలిపినదిగాను నెత్తుటిపోటును తగ్గించెను. మరియు ఆహారముయొక్క హానికలో నూటిలో ఒకపాలువంటివి మాత్రమే లేక, అవి అక్కడ పాలులోపము ఉపయోగించిన ఫలితముకన్న అధికముగా ఉండెను. ప్రేగులలో క్రిములు తగ్గింపబడుటయు క్రిములను విడుచుపురుగులతో తగ్గించబడుటయు సంపూర్ణముగా వెల్లడియైనది.

కాని ఇంతవరకు వెల్లడియైన ఆధారముల విశేషమేమనగా వెల్లుల్లి చిన్నదమనులను, రక్తనాళముల నుండి రక్తనాళములను విస్తరింపజేసి నెత్తుటిపోటును తగ్గించగలుగుచున్నది. దీనికిని ప్రేగులలో క్రిములకును సంబంధము ఉన్నట్లే కనపడదు. వెల్లుల్లి ఈవిధముగా నెత్తురు నాళములపై పనిచేయుననుటకు మంచినిదర్శనము వెల్లుల్లిని చర్మముద్వారా నెత్తురు ప్రవాహములోనికి ఇంజక్షనుచే ఎక్కించినపుడు కనపడుచున్నది. అప్పుడు అది ప్రేగులలోనికి ప్రవేశించకున్నను నెత్తుటిపోటును తగ్గించుచున్నది. ఈవిషయము మనుష్యులయందే గాక పశువులయందును కనిపించుచున్నది.

కొట్టి ఒకశాస్త్రజ్ఞుడు నిదర్శనమైనవన్నియు ఒకే ఉద్దేశ్యమును సాధించుటకై సైకిలేక్కేవారుగా కనబడు రెండుమార్గములుండుట ప్రకృతియందు అసాధారణమగు సమ్మేళనమువలె నగపడుచున్నది."

నేనీ వ్యాసమును వెల్లుల్లిని ఎవరంటెవారు వైద్యుల సలహాలేక ఉపయోగించవలెనని శిఫారసు చేయుటకుగాక వైద్యము చేయువారలలో ఈవిషయమై పరిశోధనలు జరుగుటకు కుతూహలమును పురికొల్పుటకై వ్రాసితిని.

—హరిజన్ నుండి

బిడ్డల

లివరు అండ్ స్ప్లీన్ వ్యాధులకు

లివర్ క్యూర్

వాడుడు. ఇది అమోఘమైన చికిత్స

డాక్టరు జమ్మి వెంకటరమణయ్యా,

లివర్ అండ్ స్ప్లీన్ స్పెషలిస్టు,
మైలాపూరు, మద్రాసు

ఏజంట్లు:

డి. జె. పరేక్ & కో,
సికందరాబాదు.

---

24 భక్తిరసగ్రంధరాజములు రు 5 మాత్రమే

వెంటనే రు 5 మనియార్డరుచేసినవారికి పోస్టేజిలేకనే గ్రంధములు పంపబడును.
మించినచో లేదు" భగవన్నామము చేయుడు" ముక్తినొందుడు"" మంచికాగితము
వెల స్వల్పము ఫలమధికము

1 భగవత్ స్తుతి	0-3-6	13 సంధ్యావందనము	0-4-2
2 తిరితలత్య్యాగము	0-3-6	14 మంత్రపుష్పము	0-1-6
3 ప్రార్థన పద్యావళి	0-1-2	15 జ్ఞానోదయము	0-7-0
4 భగవద్గీతామాలం	0-2-0	16 రామేశ్వరయాత్ర	0-4-0
5 భగవద్గీత తాత్పర్యసహితం తెలుగు	0-7-0	17 ధ్యానశ్లోకములు	0-0-6
6 అష్టాదశశ్లోకి భగవద్గీత	0-7-0	18 గీతారహస్యము	0-0-8
7 భక్తిభావ మహిమ	0-7-0	19 వివేకానందస్వామిజీవితం	0-1-6
8 ప్రసన్న రాఘవము	1-0-0	20 శ్రీకృష్ణ చైతన్యస్వామి	0-1-6
9 ఆధ్యాత్మిక రామాయణకీర్తనలు	0-7-0	21 శ్రీరామకృష్ణ పరమహంస	0-1-6
10 భజగోవిందశ్లోకము	0-1-2	22 శ్రీమదు మహారణ్యారామాయణం	0-1-6
11 శివశతకము టీక	-3-0	23 శ్రీశివానందజీ	0-1-6
12 కోటశతకము	0-2-0	24 మహాపురుషులు	0-0-6

యీ సగటుధర ఒక్కనెలరోజులుమాత్రమే
గాన నేడె మనియార్డరుద్వారా సొమ్ముపంపి పుస్తకములు పొందుడు

వేంకటాద్రిమ అండుకో.

విద్యావిషయిక ప్రచారకులు, మార్కెటువీధి, సికింద్రాబాదు



హిజ్‌మాస్టర్సు వాయిస్ గ్రామఫోనులలో

తగ్గింపు ధరలు



పేరు	మాడల్ నంబరు	మొదటిధర	తగ్గింపుధర
పోర్టబుల్	౧౦౨	రు ౧౦౦ లు	రు ౭౦ లు
రంగులలో చర్మముకప్పగలది	,,	,, ౧౧౦	,, ౯౦ ,,
మంచిఫేసములో	,,	,, ౧౧౦ ,,	,, ౧౯౦ ,,

అన్ని రకముల తెలుగుగ్రామఫోను రికార్డులు మావద్దదొరకును
స్త్రీలువచ్చి చూచుటకు ప్రత్యేకమగు ఏర్పాటుగలదు.

బి జి. చిమల్గి
జాంబాగు, హైదరాబాదు దక్కన్.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు బొంబాయి

ఈ సంవత్సరము బ్యాంకుయొక్క 1911–1936 సిల్వరుజూబిలీజరుగును. 25 సంవత్సరముల అభివృద్ధికరమగు బ్యాంకింగు ను భవ నైజాంరాష్ట్రములోని బ్రాంచీలు హైదరాబాదు, సికింద్రాబాదు, ఔరంగాబాదు జాల్నా సెలూ, రాయచూరు, లాతూరు వరంగల్ ఇతరబ్రాంచీలు — ఆగ్రా అహమదాబాదు అమృతసర్, కలకత్తా, కొన్పూరుకొచ్చిన్ కోయంబత్తూరు ఢిల్లీ డక్కా, దొడ్డబళ్లాపురం, గోరఖ్‌పూరు, హాపూరు, హైదరాబాదు (సిందు) జాంనగరు కరాచి లాహోరు లక్నో లాయల్‌పూరు మద్రాసు నారాయణగంజ్ నాగ్‌పూర్ రంగూన్ షోలాపూరు సుక్కూరు సర్గోదా సూరత్ — యివిగాక దగ్గరదగ్గర ౮౦ సబ్ఆఫీసులు. పే ఆఫీసులు ఇండియా మొత్తముమీదనున్నవి. దక్షిణయిండియా సెంటరులలో 40 ఏజన్సీ ఏర్పాట్లు వున్నవి. అన్ని విధములైన బ్యాంకింగు పనులు జరుపబడును.

ఇ. థామస్
ఏజంటు. హైదరాబాదు

బొంబె మ్యూచుయల్

లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్

పురాతనమైన భీమాసంస్థ

1871 సం- స్థాపితము. 65 సంవత్సరముల అనుభవము

హెడ్డాఫీసు బొంబాయి

పరస్పరమై పూర్తి స్వదేశీసంస్థ

స్వయం వ్యక్తమైన అంకెలు

సం	వచ్చిన వ్యాపారము	నడచుచున్న పాలసీలు	ఆదాయము	1000కి బోనస్ పూర్తిజీవిత	ఎండో
1927	19,60,000	50 61,000	10,25 000	26	|
1930	72,87,000	1,23 00,000	15 00 000	26	'
1933	1,62 53,000	3 14,00 000	37,45,000	26	|
1936	2,51,25,000	7,00,00,000	87,00 000	26	|

క్రిందటిసంవత్సరము పూర్తిజేసిన వ్యాపారము
రు 351,00,000

నిజాంరాష్ట్రమంతటను జీతము కమీషనుమీద ఏజంట్లు కావలయును స్వయముగా విచారింపుడు

చీఫ్ ఏజంట్లు ఎస్. ఆనంద అండ్ కో
౨౦ సుల్తాన్‌బజారు హైదరాబాదు

The best medium for ... Telugu ... advertisement ...

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు ... తెలంగాణా ... జిల్లాలలోని ... వర్తకులకు ... ప్రకటన ...

Vol. 11. | Thursday 29—4—1937 | No. 95

గాంధి మహాత్మునికి నిద్ర చెడిపోటువలన బాధ ఏర్పడినట్లు జనులకు తెలియగనే, డాక్టర్లును, ఆయుర్వేదవైద్యులును, సామాన్యులును కూడ తమ తమకు తోచిన చికిత్సలనన్నిటిని మాకు సూచించిరి. వాటిలో వెల్లుల్లినిరసిక ఉపయోగించుట ఒకటి. కాని శ్రీ డాక్టరు అన్సారిగారు దానిని ఉపయోగించవలసినదని నిష్కాపట్యముగ నొక్కి చెప్పువరకు గాంధి మహాత్మునికి దానిని ఉపయోగించుట ఇష్టము కాకుండెను. గతసంవత్సరము అన్సారిగారు ఢిల్లీలో ఒకరోజు గాంధిమహాత్ముని నెత్తుటిపోటును కొలిచి తర్వాత మరల ఒకవారముతర్వాత కొలిచెను.

అపోటు మొదటచాల ఎక్కువగ నుండెను. గాంధిమహాత్ముడు ఎక్కువ శ్రమపడెనేమోయని అన్సారిగారు అడిగిరి. ఎక్కువ శ్రమలేదు. ఎక్కువపని చేసియుండెనేమోయని ఆశ్చర్యముకలిగెను, అదియులేదు, ఆహారములో మార్పేమైనకలదా? "మూడురోజులనుండి వెల్లుల్లి వదలివేయుటతప్ప మరేమియుమార్పులేదు." అని గాంధిమహాత్ముడు చెప్పెను. అప్పుడు అన్సారిగారు "హా, అనికొంటిని. అదియేతప్పక కారణమైయుండవలెను మరల దానిని ప్రారంభించుడు, దానినెప్పటికిని వదలకుడు" అనిరి. గాంధిమహాత్ముడు అటే పకారము చేసెను. ఇపుడు మాకు తెలిసినంతవరకు ఒక సంవత్సరమునుండి ఆపోటు సామాన్యస్థితిలోనున్నది; బరువుకూడ మారలేదు.

గాంధిమహాత్ముడు డాక్టరు అన్సారిగారిని వెల్లుల్లి ఉపయోగమునుగూర్చి (తనకెంతమాత్రము గిట్టని గర్భవిచ్ఛిత్తికరములగు మందులనుగూర్చికూడ) వ్రాయవలసినదని కోరెను. కాని అన్సారిగారి ఆకస్మికమరణమువలన ఇదిసాధ్యముకాకపోయెను. తర్వాత గాంధిగారు మరల దీనికోరడిగిరి కాని అనుమానకరముగానే వాస్తవ్యములను డాక్టరు తల్వాల్కర్ గారు చెప్పుచు మరెవరుగాని దానిని ఉపయోగించి పరీక్షించినట్లు కనపడలేదు. డాక్టరు తల్వాల్కరుగారు వెల్లుల్లినుండి ఆల్కెహాల్ తైలమును దానిని తయారుచేసి ఊపిరితిత్తుల సంబంధమును పెట్టియు ప్రేగుల సంబంధమైనట్టియు ప్రతిరోగమునకును ఉపయోగించుచున్నారు. వారు గాంధిమహాత్మునికి "క్షయవ్యాధిని, ముక్కు చర్మము తినివేయు కృకళికోరవ్యాధిని ఆల్కెహాల్ సంబంధముతో చికిత్సచేసి పోగొట్టుటయు రూపుమాపుటయు" అను డాక్టరు మించిజ్ గారి పుస్తకమునిచ్చిరి. ఆడాక్టరుగారు క్షయవ్యాధిని చికిత్సచేయుటలో వెల్లుల్లియొక్క గుణములను పరీక్షించిన అనేకసందర్భములను అద్భుతముగ వర్ణించియున్నారు డాక్టరు మించిన్ గారివృష్టి మొదట ఈవెల్లుల్లిపై శ్రీకృష్ణునితో కూడిన దగ్గులలో చీముకారుట వంటి దానిని పయోగముచే అర్థసాధనబడెను. దానియందు వేగముగా శరీరగ్రంధులలో ప్రాప్తపనిచేయునది మరియేదియులేదని వారు పరపుడు మనోనిరి. డాక్టరు మిన్ఛిన్ గారిట్లు మన్నారు. "కృష్ణబడారము ను నిరంతరమును కులకు గాలికిను తీసి సూచనచే సిను, మావలనికి సరిపారించుటకు చేసిన శరీరగ్రంధులలో అంతరేచనుగనిండి నిబిడీకృతము కొంగల ఈయిబ్బందికి అనేకరోగములు ఉపయోగించుము వపుకగొనస నదుట పత్యేకించిన మందులు కొనుట దానికి తప్ప మందేదిగాని సాధారణముగలేదు అపోచు కొనిపోవుటకును గాలికి సముద ...

వెల్లుల్లి ఉపయోగములు

(శ్రీయుత మహాదేవ దేశాయిగారు

టిబోర్కులుగుణమును ఊపిరితిత్తుల సంబంధమగు క్షయవ్యాధిలో దానిని పిల్చుటవలన ఎంతో లాభము కలుగునట్లు చేయుచున్నవి." వెల్లుల్లి క్షయబీజవినాశకమని డాక్టర్ మించిన్ గారు కనుగొనినతర్వాత ఇతరవైద్యులును దానిని పరిశోధించుటకు ప్రారంభించిరి డాక్టర్ ఫూర్ గారు దానిని యోనజీవము శ్వాసనాళీ విదాహసందర్భము లన్నిటిలోను, శ్వాసరోగసంబంధమగు క్షయలన్నిటిలోను లోపలికియగా ఎంతో గుణము కనబడెను, "న తీవిమందుఉపగాని లోపలికిగాని ఇచ్చినతర్వాత వెల్లుల్లి ఈయగా ఎంతో గుణము కనపడెను." క్షయబీజములుగల రోగిముక్కు సంధులకును, గ్రంధులకును వెల్లుల్లిని పైకికట్టుటకు ఉపయోగించగా లాభముకలిగినది. మరియువారిట్లు వ్రాసినారు. "ముక్కు చర్మమును కొరికివేయురోగమునకు అదిచాలమంచిమందు. దానివలన ఒకసౌఖ్యమేమనగా దానిని ఆకరమందు ఎక్కువచేసెను ఎంత వికాటభాగమునందైనను పట్టించవచ్చును" నీరుగా డాక్టరుమీ పూటకు అర్ధమొదలుకొని ఒక డ్రాముపంటున రోజుకు రెండు లేక మూడుపూటల కు ఉపయోగించుట ఏమాత్రము ప్రమాదకరమైనది కాదు. కొంచెము టింక్చరుల వండ్ను. ఓకటి సింపల్ సిరప్పు చేర్చిన సంచియవ్వను మిశ్రమపానము తయారగును. దానిని పాలలో మరిగబెట్టి తీసికొనుట సాధారణముగ చాలమందికి ఇష్టము. అర్ధఔన్సు మొదలుకొని ఒక ఔన్సువరకు వెల్లిపాలును ఈవిధముగ ప్రతిరోజు ఉపయోగించవచ్చును."

నెత్తుటిపోటునుగూర్చిన ఒక గ్రంథమును నాకు అవాక్టరే ఇచ్చియున్నారు. దానిలో నెత్తుటిపోటును క్రమముగ తగ్గించగలదని చెప్పబడిన రెండుమూడు మాత్రికలలో వెల్లుల్లి ఒకటి అని గ్రహించియున్నట్లు నాజ్ఞాపకము. మాస ఎప్పుడును జాబులు వ్రాయుచుండు ఒక స్విడనుదేశపుస్త్రీ వెల్లుల్లివిషయములను కనుగొనుటలో చాల ఉత్సాహముగలది. ఆమె వ్రాసినజాబులలో నొకదానియందు ఇట్లువ్రాసినది

"మనము ఉపయోగించు గడ్డలకంటె తోటనుండి క్రొత్తగా తెచ్చిన వెల్లుల్లి ఎక్కువగుణముకలదనుట నిజము. ఏలనన ఈగడ్డలు ఎండిపోయియుండును. డాక్టర్ షోనర్ లెర్జరుగారు స్వయముగా వెల్లుల్లితోటలనువేసి ఆ తోటలనుండి క్రొత్తగా తెచ్చిన గడ్డలనుండి రసముతీసి వాడును అప్పుడు క్రొత్తగానూరిన వెల్లిపాయలవాసన కల్పినచో విషజవములు చచ్చి క్షయరోగియు, క్షయరోగియు ఆరోగ్యముపొందుదురని మీకు వ్రాసియుంటినా? భారతీయ వైద్యుడెవడుగాని ఈ విషయమునుగూర్చి అమెరికా సంయుక్తరాష్ట్రమందు లాస్ ఏంజెల్సులో డాక్టరు బింక్లేనుగారికి వ్రాయజాలడా"

ఆమె వెల్లుల్లిని ఉపయోగించు విశేషవైద్యులకేర్పడినాని. దాని ఉపయోగమునుగూర్చి మహోగంభీరముగ నిట్లువ్రాసినది.

"అది వ్యాకులితపు అజీర్ణములను అజీర్ణమును, కలరాను, అలసటను, ఎలికపాములను, ఇతరపురుగులను చంపును. అకలిని హెచ్చించును, మూత్రకోశములవనికి తోడ్పడును, అంటువ్యాధినాపును (వ్యాధిగ్రస్తులదరకు పోవునపుడు కొంచెము వెల్లుల్లిని తినిపోవుటమంచిది) పురాతనకాలపు పుదులు దానిని పైపూతకువాడుదురు. అట్టివారు పు ...

(ప్రతులన్నియు ఖర్చగువరకు ఆలసించి "హిందువుల పండుగలు" అను గ్రంథము దొరకలేదని నిరాశచెందుచున్నారు)

అప్రేపోయినప్పుడు అది పట్టించవలెను సందులు లోపలను కదిలించుటకు మంచిది. కండ్ల బలహీనతకు దానిని లోపలికిని పైపూతకునువాడిన మంచిది. నెత్తుటిపోటు ఎక్కువ నున్నప్పుడును, గ్రేగులలో రొంపపును, ప్రేగులలో వ్రాపునపును, రాత్రివేళల చెమటపట్టుచుండు రోగమునకును ఇది మంచిమందు."

ఈడాక్టరుగానీ వెల్లుల్లినిగూర్చి పరిశోధించుటకు ఉపకరించిరి.

ఇంకొకవిశేషము క్షయవ్యాధికి ప్రత్యేకౌషధమనితలచబడు ఆల్కెహాల్ మాత్రలకు ప్రసిద్ధికెక్కిన డాక్టరు ఒకడు స్విట్జర్లాండులో కలడని తెలుపుచున్నాడు.

ఆయుర్వేదగ్రంథములు ఊపిరితిత్తులు, గొంతులకు సంబంధించినవ్యాధులందును, సంధివ్యాధులందును, పక్షవాతమందును, క్షయజ్వరములందు వెల్లుల్లియొక్క ఉపయోగమును అధికముగ ప్రశంసించుచున్నవి. ఇతరములైన అనేక ఔషధులతో కలుపుట కై అదిమూలముగ ఉపయోగించబడుచున్నది. కాని నేను ఈవస్తువుయొక్క శాస్త్రీయవిభజనకై ఎన్నాళ్లనుండియో ఎదురుచూచుచుండగా లభించలేదు. ఇట్లుండ ఇందుకు "ఫిజికల్ కల్చర్" (శరీరపోషణము) అను పత్రికలో నెత్తుటిపోటునుగూర్చి సంపూర్ణమైన వ్యాసము ప్రకటించబడెను. ఆ వ్యాసమందు వ్యాసకర్త వెల్లుల్లినిగూర్చి నవీనముగ కనుగొనబడిన విషయములను సంక్షేపముగ వ్రాసి, నెత్తుటిపోటు ఎక్కువగ నున్నప్పుడు ప్రేగులకు, ఊపిరితిత్తులకును సంబంధించిన రోగములలోను వెల్లుల్లి ఏలప్రత్యేకముగ గుణమిచ్చునో వివరముగ తెలిపినాడు. అతడిట్లు వ్రాసినాడు.

"విశేషముగ ప్రయోగము చేసినవారలుగాని, బాగుగా చదువుకొనినవారలుగాని ఈ సంగతి ఎఱిగియుందురు. ఏమన వెల్లుల్లిచాల ప్రాచీనమైన ప్రమాణమైన ఔషధము. అది నెత్తుటిపోటు ఎక్కువగా నున్నపుడు తగ్గించుటకు అదిఉపయోగించునని చెప్పవచ్చును. యూరోపుఖండమందు అంతటను, అన్నిదేశములయందును, అది ఉపయోగించుకొనుచుందురు. చైనాను. నిజముగానది పలువురు తెలిసిన చాల ప్రాచీనమైనమందులలో నొకటి దిని మందు సంబంధమగు ఉపయోగములలో విశ్వాసము ప్రాచీనకాలమున రోమురాజ్యమందే, భారతదేశములోనుకూడ ఉండెను.

నెత్తుటిపోటునుగూర్చి నేను ఇంగ్లాండుదేశమునకు తొర్పునేను పరిశోధించినవానినిబట్టి వెల్లుల్లి నెత్తుటిపోటును తగ్గించు ఒకవిధమైన ప్రత్యేకగుణముగలదనుటకు నిజమైన ఆధారము గలదని తేలినది. తాను తెప్పదదుకవచ్చిన పలువురురోగులకు దీనినిచ్చినట్లును. అందుచే నెత్తుటిపోటుతగ్గినట్లును డాక్టర్లు చెప్పుమాటలు మాత్రమే ఆధారమైయున్నచో, నాకు అంతగా అందరుచెప్పు గుణమంతయు పట్టి మానసికశక్తి మాత్రమేయని ఇంకను అనుమానము ఉండెడిది—డాక్టర్లయొక్కగాని, రోగులయొక్కగాని లేక ఇరువురియొక్కగాని మనస్సులో వెల్లుల్లియందు ఎక్కుడలేని అభిమానమున్నచో అట్లు మంచిఫలితములు కలుగవచ్చును.

కాని ఫ్రాన్సుదేశమునందు పరిశోధనలుచేయు శారీరకశాస్త్రజ్ఞులు పిల్లులయొక్కయు, కుక్కలయొక్కయు నెత్తుటిపోటును వెల్లుల్లి

౧౨ పేజి చూడుడు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy